# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 6 సంచిక -04 కృష్ణా/విజయవాడ ఏప్రిల్ - 2025 పేజీలు - 36 రూ.20.00





# భువికి తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్



పాఠశాల విద్యాశాఖ కమీషనర్‌కి ప్రాతినిధ్యం



పాఠశాల అడిషనల్ డైరెక్టర్‌కి రాష్ట్ర నాయకత్వం ప్రాతినిధ్యం





విద్యారంగం సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం





విద్యారంగ - ఆర్థిక సమస్యలపై సదస్సు









# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

కె.సురేష్ కుమార్
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
సిహెచ్.శ్రీహరి
సిహెచ్.శ్రీనివాసరావు
జె.రామకృష్ణ


ఈ సంచికలో...


| | |
|---|---|
| పద వికాసం | - 04 |
| ఏవిఎస్ ఆశయాలే స్పూర్తిగా... | - 05 |
| వేద భూమి (పుస్తక సమీక్ష) | - 06 |
| ఎమ్మెల్సీ ఎన్నికలు - రివ్యూ | - 07 |
| దేశానికి రైతే వెన్నెముక ఎన్నటికీ.... (కథ) | - 08 |
| విద్యారంగ - ఆర్థిక సమస్యల సాధనకై .... | - 09 |
| ప్రజా గొంతుక పిడిఎఫ్ | - 11 |
| బ్రతికి ఉన్న చేప మాదిరి | - 13 |
| ప్రజాస్వామిక భాషా విధానం కావాలి | - 14 |
| అవి సంస్కరణలు కావు... షాకులు | - 15 |
| సునీతా విలియమ్స్ | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 18 |
| ఉద్యమ వార్తలు.... | |
| మహిళా సదస్సులు | - 20 |
| ఉపాధ్యాయుల సస్పెన్షన్లను ఎత్తివేయాలి | - 22 |
| ఊరు బడిని కాపాడండి | - 22 |
| అమరజీవి అప్పారి వెంకటస్వామి | - 23 |
| సభలు - సమావేశాలు | - 26 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 28 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా | : ` | 850-00 |
| 2 సం॥ చందా | : ` | 375-00 |
| సం॥ చందా | : ` | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# సామాజిక న్యాయం కోసం సాంస్కృతిక పోరాటం కొనసాగిద్దాం

కాకతాళీయమే అయినా ఏప్రిల్ మాసం సామాజిక న్యాయం కోసం జీవితాంతం అహరహం కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, కందుకూరి వీరేశలింగం, మహాకవి శ్రీశ్రీ వంటి మహనీయులకు జన్మనిచ్చిన మాసం.

ఈ నెల అంతా సామాజిక న్యాయం గురించి ఆయా సందర్భాల్లో అనేకమంది రాజకీయ నాయకులు, వివిధ సామాజిక, సాంస్కృతిక సంఘాల నాయకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా సాంస్కృతిక రంగంలో సరైన కృషి లేకుండా భారత రాజ్యాంగం నిర్దేశించిన నిజమైన సామాజిక న్యాయం సాధించడం సాధ్యం కాదు.

మైనారిటీలు, గిరిజనులు, దళితులు, మహిళలు, ఇతర బలహీన వర్గాలను అణచివేయడానికి వివిధ మత శాఖలు, సంస్థలు తమ ఛాందసవాదాన్ని, తిరోగమన భావాలను వినియోగిస్తున్న తీరు పట్ల మనము ప్రత్యేక శ్రద్ధతో సాంస్కృతిక రంగంలో పని చేయవలసి ఉంది. ప్రాచీన కాలం నుండి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, మానవుల మధ్య మానవులు సృష్టించిన అడ్డుగోడలకు వ్యతిరేకంగా, లింగ వివక్షకు వ్యతిరేకంగా గళమెత్తిన సంస్కర్తల, మేధావుల జీవితాలు, కృషి,వాళ్ళు రాసిన గ్రంథాలను కూడా సాధ్యమైనంత లోతుగా అధ్యయనం చేయాలి. బుద్ధుడు, బసవన్న, సిక్కు గురువులు, సూఫీలు, కబీర్ దాసు, బిర్సా ముండా, పోతులూరి వీరబ్రహ్మం, యోగి వేమన, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, నారాయణగురు, పెరియార్ రామస్వామి, రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, మున్షి ప్రేమ చంద్, బాబా సాహెబ్ అంబేద్కర్ మొదలైన వారు ఈ నిరసన సంప్రదాయాలు నెలకొల్పారు. దురాచారాలను, మూఢ నమ్మకాలను వ్యతిరేకించే సాంప్రదాయాలు మనదేశంలో చిరకాలంగా ఉన్నాయి. ఈ సంప్రదాయాలు సామాజిక సంస్కర్తలు, హేతువాద ఆలోచనాపరుల రూపంలో కొత్త గళాలను వినిపించాయి. ఇది మన స్వాతంత్ర్య పోరాట సంప్రదాయంలో కూడా భాగమైంది.

మనం సహేతుకత, శాస్త్రీయ దృక్పథం, శోధన, ప్రశ్నించే తత్వం పై ఆధారపడిన సంస్కృతిని కోరుకుంటాము. ఈ సుగుణాలు మన ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఉన్నాయి. ప్రభుత్వ విద్య కొన్ని లోపాలతో, అభివృద్ధి నిరోధకులు సృష్టిస్తున్న అడ్డంకులతో ఉన్నప్పటికీ మన ప్రభుత్వ విద్యా వ్యవస్థ పైన చెప్పిన సుగుణాలతో నిండి ఉంది. బ్రిటిష్ వారి కాలం నుండి అనేకమంది మేధావులు, విద్యావేత్తలు భౌతిక, సామాజిక శాస్త్రాల్లో అభివృద్ధికర భావాలతో కూడిన సంప్రదాయాలు నిర్మించడానికి దోహదం చేశారు. ఇది కేవలం విశ్వవిద్యాలయ క్యాంపస్‌లకు మాత్రమే పరిమితం కాలేదు. ప్రజాసైన్స్ ఉద్యమాల్లో కూడా ప్రతిఫలించింది. ఒకవైపు జాతీయ విద్యావిధానం – 2020 వంటి ప్రభుత్వ విధానాలు మన విద్యా విధానాన్ని నాశనం చేస్తూ మరోవైపు ప్రజాసైన్స్ ఉద్యమాలకు, శాస్త్రీయ విద్యా వ్యాప్తికి హాని చేస్తున్నాయి.

మరో వైపు పైన తెల్పిన సామాజిక వైతాళికులు ప్రజాస్వామ్యం, సామ్యవాదం పట్ల కన్న కలలు కరిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యాంగ వ్యతిరేకుల భావజాల కృషి కారణంగా ఉపాధ్యాయులు సైతం అచ్చమైన భారతీయ సంస్కృతిని విస్మరిస్తున్నారు. ఈ ప్రభావం మన ప్రక్కనున్న ఉపాధ్యాయుని వరకు వచ్చేసింది. మహనీయుల స్ఫూర్తితో ఈ పరిస్థితిని ఎదుర్కోవాలి. ఇక ముందు కూడా సాంస్కృతిక రంగం ద్వారా ఈ పోరాటం కొనసాగించాలి.

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : K SURESH KUMAR

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | | | 3 | 4 | | |
| 5 | | | | 6 | | | | 7 |
| 8 | | | 9 | | | | 10 | |
| | | 11 | | | | 12 | | |
| 13 | | | | | 14 | | | |
| | | | | 15 | | | | |
| 16 | | | 17 | | | | 18 | 19 |
| | | 20 | | | | 21 | | |
| | 22 | | | | 23 | | | |

### ఆధారాలు

– ఎం.జోగిరాజు

**అడ్డం**

1) తెలుగు సొసైటీ
3) గాలిలో ఎగిరేది, పక్షి
8) పొలంలో కట్టేది
9) గాడిద
10) సూర్యుడే
13) అబద్ధము
14) దీని నుండి మొలక వచ్చేది
16) కాలిలో గుచ్చుకునేది
17) అక్కడ మరోలా
18) శంభాజీపై సినిమా
22) తమిళనాడు ముఖ్యమంత్రి
23) ట్రైనింగు తెలుగులో

**నిలువు**

2) దండ
4) ఆర్భాటం ముందు
5) పొగ
6) తపస్సు చేస్తే ఇచ్చేది
7) కావ్యాలు రాసేవాడు
11) ప్రతి రోజూ
12) ఒక లోహం, పాతది
15) ఉగాది రోజు చేసేది
16) పేరితో వేసేది
19) సుగ్రీవుడి అన్న
20) మొదటిది
21) వందవేలు

(సమాధానాలు వచ్చే సంచికలో..)

## గత మార్చి నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 పు | రి | 2 పా | లు | | 3 కో | 4 డి | పుం | 5 జు |
| రి | | డి | | 6 మి | | పో | | న్ను |
| 7 గో | మా | | 8 ఉ | డ | త | | 9 చే | పా |
| రు | | 10 గొ | | త | | 11 జం | | లు |
| | 12 బ | ర్రె | లు | | 13 మే | క | లు | |
| 14 నా | | లు | | 15 దో | | లు | | 16 కో |
| 17 గు | న్న | | 18 చీ | మ | లు | | 19 పా | డె |
| పా | | 20 రం | | లు | | 21 గో | | దూ |
| 22 ము | ద్రు | పా | లు | | 23 ఆ | వు | పే | డ |

## ఐక్యఉపాధ్యాయ కథలు, కవితలు పోటీలు - 2024
## ద్వితీయ బహుమతి పొందిన కవిత.....

# అక్షరాయుధం

– సింహాద్రి పద్మ అవనిగడ్డ, కృష్ణా జిల్లా



నేనెవరిని అనే ప్రశ్నకన్న
నేను ఎలా బతకాలి అనే ప్రశ్న నన్ను వేధిస్తోంది
ఏ దేశమైన, ఏ రాష్ట్రమైన, ఏ ఊరైన
అనాదిగ ఆడవాళ్ల జీవితం ఒకే సూత్రం
స్వార్థం కోసం గౌరవింపబడి, సమయం చూసి కాటు వేయబడటం!
దేవతగానో, దెయ్యంగానో బ్రతికిస్తూ... ఉంటారు!
కాని మనిషిగ మనుగడ సాగించగలమా అన్నది సమాజానికేసే ప్రశ్న?!
బహిరంగమైన దశకంఠుని క్రౌర్యంకన్న
తలలు బహిర్గతం కాని శత కంఠులు, సహస్ర కంఠులు
ఎందరెందరో...
వారి తలల్ని లాఘవంగ దాచిపెట్టుకొని
గుంపులో గోవిందులై తిరుగుతున్నారు!
నాడు మాయా జూదపు రాజ్యహంకారం
వివస్త్రయైన ద్రౌపది అవమాన భారం!
నేడు రెండు సమూహాల మధ్య జాత్యంహంకారం
హింసా ప్రవృత్తితో స్త్రీలను బహిరంగ వివస్త్రలను చేసే పురుషా
హంకారం
ఈ వికృత చేష్టలకు రావణ కాష్టం ఉలిక్కి పడింది
అమానవీయ గాయాలు నిరంతర బాధాతప్త హృదయాన్ని
జ్వలింప చేస్తున్నాయి!
ఆకాశంపై ఉమ్మితే తిరిగి మీద పడ్డట్టు
మీ అమానుష చర్యలకు ఇంటి స్థలాలు, తల్లి, చెల్లి
బిక్కు బిక్కుమని భయంతో తలొంచుకున్నారే!?
బజారుపాలైన భరతమాత సిగ్గుబిళ్ల
మీ పశుత్వంతో కన్నీటి ప్రవాహ లోహమయ్యిందే?!
సిగ్గుతో అవమానంతో దు:ఖిస్తున్న స్త్రీ జాతి
నిజాల నిప్పులైన అక్షరాయుధాలు సంధించి
వస్త్రధారులైన అనాగరికుల్ని ఖండిస్తోంది!
“త్రిలోక్‌పురి” నుండి “మణిపురి” వరకు
“గాజా” నుండి గ్రామాల దాకా
మానవత్వాన్ని అంటుకట్టి
విశ్వవీణపై స్త్రీ గౌరవ రాగాన్ని పాడుదాం!!

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2025 ఏప్రిల్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం డిసెంబర్ నెల విజేతలు

1. కె.వరప్రసాద్, కృష్ణా జిల్లా
2. ఎన్.వి.ఎస్.ఎస్.వి.భాస్కర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా
3. జి.భోగీశ్వరం, కోట, నెల్లూరు జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయ బడుతుంది.

# ఏవిఎస్ ఆశయాలే స్ఫూర్తిగా ....



ఒక సంస్థను ప్రారంభించడంలో, దిశానిర్దేశం చేయడంలో నిర్మాణయుతం చేయడంలో, విశాలమైన ప్రజానీకం తమదిగా "భావించేటట్లు చేయడంలో దాని ప్రారంభకులను, సుదీర్ఘకాలం దాని నాయకత్వ బాధ్యతలు నిర్వహించిన వారిని చరిత్ర ఎన్నటికీ మరచిపోదు.

1960-70 దశకం నాటి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ఉ పాధ్యాయ ఉద్యమంపై వాటి ప్రభావం, అంతర్గత సంఘర్షణలు, నాటి ఉపాధ్యాయ ఉద్యమ నాయకత్వం నిరంకుశ ధోరణులతో అనివార్యంగానే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్)ఏర్పాటు చారిత్రక అవసరం అయ్యింది.

నాటి ఉపాధ్యాయ ఉద్యమం ప్రాంతాల వారీగా, కేడర్ల వారీగా, మేనేజ్మెంట్ల వారీగా చీలి ఉండడం ఉపాధ్యాయులకు నష్టమని, వీటన్నిటికీ అతీతంగా ఉపాధ్యాయులందరినీ ఐక్యం చేసి ఒక రాష్ట్ర వ్యాపిత సంఘాన్ని నిర్మించాలనే లక్ష్యంతో అమరజీవి అప్పారి వెంకటస్వామి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 1974 ఆగస్టు 10నాడు ఆవిర్భవించింది.

నలుగురు కలిసి ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తే అది సాధారణ విషయం. చరిత్ర కాలగర్భంలో అనేకానేక సంఘాలు పుట్టడం గిట్టడం చూస్తాము. సమాజం పట్ల బాధ్యత, కొన్ని దీర్ఘకాలిక లక్ష్యాలు, ఆ రంగం సమస్యలపై చేసే కృషిని బట్టి ఆ సంఘం మనుగడ, ఎదుగుదల ఉంటుంది.

1974 ఆగస్టు 10నాడు చిన్న పాయగా ప్రారంభమైన వయనం అతి కొద్ది కాలంలోనే యుటియఫ్ తాను నిర్దేశించుకొన్న లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాపిత సంఘంగా అందరి ఉపాధ్యాయుల సంస్థగా గుర్తింపు పొందింది. 1974 నుండి 2000 జనవరి రజతోత్సవాల వరకు పాతికేళ్ళ యుటియఫ్ మహా ప్రస్థానంలో ఏవిఎస్ తిరుగులేని నాయకునిగా బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో అనేక విజయాలు సాధించిన కాలం అది.

సంఘం ప్రారంభమైన ఒక్క సంవత్సరంలోనే ఎమర్జెన్సీకి ఎదురొడ్డి నిలవాల్సి వచ్చింది. వందలాదిమంది కార్యకర్తలు నిర్బంధాలు ఎదుర్కొన్నారు. కొందరి సర్టిఫికేట్స్ రద్దు చేయ బడ్డాయి. కొందరు రాజకీయ ఖైదీలుగా జైలు పాలయ్యారు. అలాంటి సందర్భంలో కూడా ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకువచ్చిన సిడి ఆర్డినెన్స్, పని గంటల పెంపుకు వ్యతిరేకంగా చేసిన పోరాటం విజయవంతమైంది. రీగ్రూపింగ్ స్కేలు, వాటిపై ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కేళ్ళు నాటి సీనియర్ ఉపాధ్యాయులతో పాటు 1983 డిఎస్సి ఉపాధ్యాయులకు సైతం మంచి వేతన స్కేళ్లు లభించాయి. పెన్షనరీ బెనిఫిట్స్ బాగా మెరుగ య్యాయి.

1986 వేతన స్కేళ్ళు, దానిపై అదనపు అర్హతలకు ఇంక్రిమెంట్లు యువతరానికి మంచి ప్రయోజనం కలిగింది. ఒక ప్రక్క ఉపాధ్యాయులకు హక్కులు, రాయితీలు సాధించి పెట్టడానికి ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తూనే మరోవైపు ఉద్యమాన్ని సంఘటితం చేసారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలకు ఉద్యమాన్ని విస్తరించి యుటియఫ్ పాలసీకి అంకితమైన కేడర్ను నిర్మించడంలో ఏవిఎస్ కీలక పాత్ర పోషించారు. ఏవిఎస్ సారధ్యంలో 2000 సం॥ రజతోత్సవాల నాటికి లక్ష సభ్యత్వం కలిగిన సంస్థగా యుటియఫ్ అభివృద్ధి చెందింది.

యుటియఫ్ సాగించిన ఉద్యమాల వలన ఒనగూడిన వేతన, పెన్షన్, సర్వీసు కండిషన్లతో వచ్చిన ప్రయోజనాలు ఉపాధ్యాయుల సాంఘిక హోదాను పెంచాయి. మరోవైపు సంఘం కూడా ఆర్థికంగా బలబడింది. అనేక జిల్లాల్లో సొంత కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. విజయవాడ, హైదరాబాద్ కార్యాలయాలు ఆయన కాలంలోనే రూపుదిద్దుకున్నాయి. ఉద్యమం ద్వారా ప్రయోజనం పొందిన నాటి ఉ పాధ్యాయులు సంఘం అవసరాలకు అనుగుణంగా ఆర్థికంగా ఆదుకున్నారు. భవిష్యత్ ఉపాధ్యాయ ఉద్యమానికి అవసరమైన భూమిక ఏవిఎస్ కాలంలోనే ఏర్పడింది.

ఏవిఎస్ తదుపరి ఆయన చూపిన బాటలోనే యుటియఫ్ ప్రయాణం కొనసాగుతూ వచ్చింది. ఉపాధ్యాయుల హక్కుల కోసం, సాధించి పెట్టిన రాయితీలను కాపాడుకోవడం కోసం, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడం కోసం నిరంతరం ఉద్యమిస్తూనే ఉంది. ఈ క్రమం లోనే ఇటీవల 50 వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాల పేరిట రాష్ట్ర మహాసభలు నిర్వహించి ఆయనకు ఘనంగా నివాళులర్పించింది.

ఏవిఎస్ ఒక సాధారణ రైతు బిడ్డ. తొలుత హయ్యర్ గ్రేడ్ టీచర్గా తర్వాత సెకండరీ గ్రేడ్ టీచర్గా 16 సం॥ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి, యుటియఫ్ ఉద్యమ నిర్మాణం కోసం తన సర్వీసును తృణప్రాయంగా వదలిపెట్టిన ఆదర్శమూర్తి. చైతన్యం, నిస్వార్థత, నిబద్ధత, ఆయన అభరణాలు. పూర్తి కాలం కార్యకర్తగా వచ్చిన వారి కుటుంబం బ్రతకటానికి అవసరమైన అలవెన్సు మాత్రమే సంఘం యిచ్చింది. ఆయన చనిపోయే వరకు కుటుంబపరంగా వచ్చిన అమలాపురం, రావుల చెరువులో చిన్న పెంకుటిల్లే... మరణించే నాటికి ఆయన స్థిరాస్తి.

నేటి యువతరం తాము అనుభవిస్తున్న హక్కులు ఎలా వచ్చాయో అర్థం చేసుకోవాలి. ఉద్యమాల్లో పాల్గొనడం ద్వారా మరిన్ని సాధించాలి.

చెన్నుపాటి ఆశయాలకనుగుణంగా ఆవిర్భవించిన సంస్థ యుటియఫ్ అని ఏవిఎస్ తరచు చెబుతూండేవారు. అవే ఆశయాలు, ఆదర్శాలు ఆచరిస్తూ ఏవిఎస్ అడుగుజాడల్లో నడుద్దాం. యుటియఫ్ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్దాం. అమరజీవి అప్పారి వెంకటస్వామి స్ఫూర్తితో హక్కుల రక్షణకై ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఉద్యమిద్దాం!




పుస్తక సమీక్ష

# వేద భూమి



ఎం.జోగిరాజు
కృష్ణా జిల్లా

'వేద భూమి' అనే శీర్షికన కామ్రేడ్ ఇ.యం.యస్. నంబూద్రిపాద్ మళయాళ భాషలో వ్రాసిన ఈ చిన్న పుస్తకం భారతదేశ సాంఘిక, సాంస్కృతికాభివృద్ధిని మార్క్సిస్టు దృక్పథంతో వివరిస్తోంది. భారతీయ సమాజాన్ని మార్క్సిస్టు దృక్కోణంలో పరిశీలించగోరేవారికి ఇది చాలా ప్రయోజనకారిగా ఉంటుంది.

భారతదేశంలో సంభవించిన మార్పులను వివరించారు. ఆర్యుల రాకకు పూర్వమే భారత ఉప ఖండంలో వారి కంటే వున్నతమైన సాంస్కృతికాభివృద్ధిని సాధించిన ప్రజలు వున్నారనే విషయాన్ని కామ్రేడ్ ఇ.యం.యస్. ప్రస్తావించారు.

ఆ సంస్కృతి పతనానంతరం ఆర్యులు సృష్టించిన వైదిక సమాజమూ, సంస్కృతీ ఏ విధంగా రూపుదిద్దుకుంటున్నాయి? అవి చాతుర్వర్ణంగా ఎలా మార్పుచెందినాయి? బానిసలు యజమానులు వున్న వర్గ తారతమ్యం గల బానిస సమాజం ఎలా రూపొందింది? భారతదేశానికే ప్రత్యేకమైన కులవ్యవస్థ ఎలా ఉదయించింది?

పాశ్చాత్య దేశాలలో జరిగినట్లు వర్గ పోరాటాలు, సాంఘిక విప్లవాలు లేకనే భారతదేశంలో పురాతన కమ్యూనిస్టు సమాజం నశించి బానిస సమాజం ఎలా ఉద్భవించింది, దాని తర్వాత భూస్వామ్య సమాజమూ, పెట్టుబడి సమాజమూ ఎలా ప్రారంభ మయ్యాయి? అందువల్ల భారతదేశాభివృద్ధి ఎలా కుంటుపడింది? ఈ విషయాలన్నిటినీ సమగ్రంగా పరిశీలిస్తుంది. ఈ పుస్తకం.

మొదటి ఘట్టంలో ఆర్య సంస్కృతి అనేకానేక ఆలోచనా రంగాలలో అభివృద్ధికి సాయపడింది. కానీ అదే అంధవిశ్వాసాలకూ ఆధారమయింది. దీనికికారణాలేమిటి? భారతీయ సమాజంలో అనాటి నుంచి నేటి వరకు కాలక్రమంలో ఒకదాని ప్రభావం మరో దానిమీద ఎలా పడిందో వివరిస్తుందీ రచన.

భారతదేశం విదేశీ దండయాత్రల కెందుకు గురి అయింది? మౌర్య చక్రవర్తుల కాలం నుంచి, మొగలాయి చక్రవర్తుల కాలం దాకా పైస్థాయి పాలనా వ్యవస్థలో ఎన్ని మార్పులు జరిగినా, క్రింది స్థాయిలో వున్న గ్రామ స్వావలంబన సామాజిక జీవితం మారనేలేదు. ఆంగ్లేయుల రాక తర్వాత అది ఎందుకు మారింది? బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోను, తదనం తరం నవభారతాన్ని నిర్మించడంలోను భారతీయ సంప్రదాయ సిద్ధమైన వర్ణ (కుల) సంస్కృతి ప్రతి బింబాలు, ఆటంకాలు ఏవేవి? – వీటన్నిటినీ ఈ పుస్తకం లో కామ్రేడ్ ఇ.యం.యస్. వివరించారు.

మొత్తం 8 భాగాలుగా ఉన్న ఈ పుస్తకం తొలి భాగంలో కేరళలో నంబూద్రి బ్రాహ్మణుల ఇంట జరిగే వంశ పారంపర్య క్రతువులతో మొదలు అవుతుంది. ఆర్యుల రాకమునుపే మొహంజదారో, హరప్పా అవశేషాలు, సింధు నది, సింధు సంస్కృతి, ఆనాటి నాగరిక సమాజం భారతావనిలో ఉండేదనే విషయం రచయిత తేటతెల్లం చేస్తారు. రెండో భాగంలో గ్రీసులో ప్రారంభ మైనట్టే ఆర్యులు, దాసులు అనే రూపంలో వర్ణ తారతమ్యాలు ఉద్భవించే పరిస్థితులు కాలక్రమం లో అనేక కులాలు, ఉపకులాలు గా వ్యవస్థ మారిందని చెప్పటం జరిగింది.

ఆర్యులు భారతదేశంలోకి ప్రవేశించిన కాలం నుంచీ మొగల్ సామ్రాజ్య పతనం వరకూ జరిగిన కాలంలో పాలనా వ్యవస్థ పైస్థాయిలో అనేక మార్పులు, విభిన్న ఆలోచనా ధోరణులు తర్వాత భాగం తెలియచేస్తే. అప్పటిదాకా ఉన్న వస్తు మార్పిడి వ్యవస్థ శిస్తు రూపంలో డబ్బు రూపంలోకి బ్రిటిష్ వారు ఎలా మార్పులు చేసారో, తదుపరి మనల్ని ఎలా నష్టపరిచారో తర్వాత భాగం స్పష్టం చేస్తుంది. వారి వ్యాపారాలు ప్రపంచ మార్కెట్ కు చేరటానికి రైల్వేలు తరతరాలుగా కొనసాగిన విద్యా వ్యవస్థకు బదులుగా "వేషంలోనూ, ప్రవర్తన లోనూ ఆంగ్లేయులైన భారతీయ సంస్కృతిని తయారు చేయటమే ఈ కొత్త విద్యా విధాన లక్ష్యం" అంటూ లార్డ్ మెకాలే రూపొందించి అమలు చేసిన విధానం మరొక భాగంలో తెలియ జేస్తారు.

తదుపరి తొలి తిరుగుబాటు 1857 తర్వాత 90 సం॥లలోపే భారత జాతి ఐక్యత, స్వాతంత్రం సాధించిన తీరు తెన్నులు స్పష్టంగా వివరించారు. బ్రిటిష్ వారిచే భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన, స్వాతంత్ర పోరాటంగా రూపు దిద్దుకోవటం, స్వాతంత్రం అనంతరం ఇండియన్ యూనియన్, పాకిస్తాన్ ఏర్పాట్లు, దేశ విభజనకు ముందు దారుణమైన మారణ హెూమాలు, జమ్మూ కాశ్మీర్ తగాదా, మహాత్మ గాంధీ హత్యోదంతం, భారత జాతీయ కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయం గా ముస్లిం లీగ్ స్థాపన,భారత సమాజం దివాళా తీయటం, గాంధీజీ శిష్యుల లో ఒక వర్గం అధికారంలోకి వచ్చినా దేశం ఒక సంక్షోభం నుండి మరొక సంక్షోభంలోకి ప్రయాణం, వేదభూమిగా పేరు కాంచిన భారత దేశ చరిత్రను సమాజాన్ని మార్చాలని చూసిన ఏ ప్రయత్నం దేశం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించజాలలేదని సుస్పష్టం చేస్తుంది వీరి రచన.

చివరిగా చరిత్రను తెలుసుకోవటం గొప్ప విషయాలకు గర్వించడం, వర్తమానంలో పరిస్థితులను చూడటం, భవిష్యత్తులో అభివృద్ధికి విరుద్ధమైన విషయాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలిచి పోరాడాలి అప్పుడే మన దేశం ఆధునిక ప్రపంచంలో గౌరవ ప్రతిష్టలతో విలసిల్లుతుందనే అనే సందేశం తో ముగుస్తుంది వీరి రచన. [

# ప్రజాస్వామ్యం ఓడింది....

ప్రజాస్వామ్యం ఓడింది... అధికారం గెలిచింది... శాసన మండలిలో బలం పెంచుకోవడమే ధ్యేయంగా అధికార కూటమి పన్నిన ఎత్తుగడలు ఫలించాయి. 2025 మార్చి నెలలో ఎన్నికలు జరిగిన మొత్తం 8 ఎమ్మెల్సీ స్థానాలను అధికార కూటమి కైవసం చేసుకుంది. ఎన్నికలు జరిగిన 8 ఎమ్మెల్సీ స్థానాల్లో 5 స్థానాలు ఎమ్మెల్యేలు ఎన్నుకునేవి. కాగా, మిగిలినవి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం, కృష్ణా-గుంటూరు, ఉభయ గోదావరి గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గంలో జరిగిన పోరు ఉపాధ్యాయ సంఘాల మధ్య జరిగిన పోరుగానే కనబడినప్పటికీ, సంపూర్ణ రాజకీయ ప్రవేయంతో జరిగిన ఎన్నికలుగా అభివర్ణించవచ్చు. గత ఎన్నికల్లో యుటియఫ్ మద్దతుతో గెలిచిన ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ ఈ పర్యాయం అధికార కూటమి అండతో పోటీ చేసారు. తెలుగు దేశం, జనసేన పార్టీలు బహిరంగంగా ఆయనకు మద్దతు పలికినప్పటికి ఓటమి చెందారు. కాగా, బిజెపి, వైసిపి పార్టీల అండతో పోటీ చేసిన పిఆర్‌టియు అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు ఈ ఎన్నికలలో గెలుపొందారు. తెలుగు దేశం పార్టీ మొదట రఘువర్మ తమ అభ్యర్థి అని ప్రకటించి, ఎన్నికలు ముగిసిన వెంటనే గెలుపొందిన శ్రీనివాసులు నాయుడు కూడా మా అభ్యర్థే అని ప్రకటించడం అందరికి ఆశ్చర్యం కలిగించింది. ఈ ఎన్నికల్లో కుల ప్రభావంతో పాటు ధన ప్రవాహం కూడా ప్రభావం చూపింది. ప్రవేట్ విద్యా సంస్థల ఓటర్లను కొనుగోలు చేయడంలో అభ్యర్థులు ఇద్దరు సమానంగా పోటీ పడ్డారు. కాగా, స్వతంత్రంగా పోటీ చేసిన యుటియఫ్ నాయకురాలు, పిడిఎఫ్ అభ్యర్థి శ్రీమతి కె.విజయగౌరి మూడవ స్థానంలో నిలిచారు. మూడవ స్థానం పొందినప్పటికీ శ్రీమతి విజయగౌరికి ప్రధాన అభ్యర్థులు ఇరువురూ సాధించిన మొదట ప్రాధాన్యత ఓట్లకు దాదాపుగా మొదటి ప్రాధాన్యత ఓట్లు లభించడం విశేషం.

ఇక కృష్ణా-గుంటూరు, ఉభయ గోదావరి గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు సంబంధించి జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీ ముందునుండే పకడ్బందీగా ఓటర్లను చేర్పించింది. ప్రతి 30మందికి ఒక కార్యకర్తను కేటాయించి ప్రచారం నిర్వహించింది. పిడిఎఫ్ అభ్యర్థుల ప్రకటన కొంత ఆలస్యమైనా ధీటైన ప్రచారంతో ముందుకు దూసుకుపోయారు. ఒక దశలో పిడిఎఫ్ అభ్యర్థులదే పైచేయి అనే వార్తలు రావడంతో అధికార కూటమి ఆందోళన చెందింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీలపైన బురద జల్లే కార్యక్రమానికి పూనుకుంది. అది కూడా చాలదన్నట్లు ఎన్నికల్లో అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడింది. దొంగ ఓట్లు వేయించడం, బూతులు ఆక్రమించడం, సైక్లిక్ రిగ్గింగ్, ఓటర్ల కొనుగోలు వంటి ఆక్రమాలకు పాల్పడింది. దీనికి అధికార యాంత్రాంగం కూడా తోడవ్వడంతో సునాయసంగా రెండు స్థానాలను గెలుచుకోగలిగింది. అధికారంలోకి వచ్చి 9 నెలలు మాత్రమే అయినప్పటికీ ప్రభుత్వ విధానాల పట్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల్లో వ్యక్తమైన అసంతృప్తి పిడిఎఫ్ అభ్యర్థుల పట్ల సానుకూలతగా మారింది. ఓటమి చెందినా పిడిఎఫ్ అభ్యర్థులకు చెప్పుకోదగ్గ ఓట్లు లభించాయి. గెలవడం ముఖ్యంకాదు. ప్రజా స్వామిక విలువలకు కట్టుబడి మెలగడం ముఖ్యం. గెలిచినా, ఓడినా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రజాస్వామిక విలువలకే కట్టుబడ్డారు. ప్రజల పక్షం వహించారు. కాబట్టి నైతిక విజయం వారిదే.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం

| | | |
|---|---|---|
| మొత్తం ఓటర్లు | : | 22,493 |
| పోలైన ఓట్లు | : | 20,791 |
| చెల్లని ఓట్లు | : | 656 |
| చెల్లిన ఓట్లు | : | 20,135 |

| | మొదటి ప్రాధాన్యత ఓట్లు | అంతిమంగా పొందిన ఓట్లు |
|---|---|---|
| జి.శ్రీనివాసులు నాయుడు | 7,210 | 12,035 |
| పి.రఘువర్మ | 6,845 | 8,525 |
| కె.విజయగౌరి | 5,804 | 5,900 |

## కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గం

| | | |
|---|---|---|
| మొత్తం ఓటర్లు | : | 3,47,116 |
| పోలైన ఓట్లు | : | 2,68,453 |
| చెల్లని ఓట్లు | : | 26,909 |
| చెల్లిన ఓట్లు | : | 2,41,544 |

| | మొదటి ప్రాధాన్యత ఓట్లు |
|---|---|
| ఎ.రాజేంద్రప్రసాద్ | 1,45,057 |
| కె.యస్.లక్ష్మణరావు | 62,737 |

## తూర్పు-పశ్చిమ గోదావరి గ్రాడ్యుయేట్ నియోజకవర్గం

| | | |
|---|---|---|
| మొత్తం ఓటర్లు | : | 3,47,116 |
| పోలైన ఓట్లు | : | 2,18,997 |
| చెల్లని ఓట్లు | : | 19,789 |
| చెల్లిన ఓట్లు | : | 1,99,208 |

| | మొదటి ప్రాధాన్యత ఓట్లు |
|---|---|
| పి.రాజశేఖరం | 1,24,702 |
| డి.వి.రాఘవులు | 47,241 |
| జి.వి.సుందర్ | 16,183 |

ఐక్యఉపాధ్యాయ కథలు, కవితలు పోటీలు - 2024 ద్వితీయ బహుమతి పొందిన కథ.....



# దేశానికి రైతే వెన్నెముక ఎన్నటికీ...

- ఎస్. భవాని
కళ్యాణదుర్గం, అనంతపురం



జగదీశ్ మదనపల్లెలో మార్కెట్ యార్డ్‌లో తన సొంత ఆర్గానిక్ ఆహార పంటలు అమ్మే దుకాణంలో ఉన్నాడు. ఇంతకుముందే "టమోటా ఒరుగులు, టమోటా పొడి" కావాలని ఓ వంద ఆర్డర్లు వచ్చాయి! ఈ వారంలో ఇది రెండోసారి ఆర్డర్ రావటం!! ఇంటికెళ్ళి అమ్మకు, భార్యకు చెప్పాలి వాటిని ప్యాకింగ్ చేయమని. అవును దీనంతటి వెనుక జగదీశ్ పడ్డ కష్టము, తండ్రిని పోగొట్టుకున్న పూడ్చలేని నష్టమూ ఉన్నాయి. జగదీశ్ మనసొక్కసారి నాలుగు సంవత్సరాలు వెనక్కు వెళ్ళింది.

అప్పుడు జగదీశ్ "బాపట్ల వ్యవసాయ కళాశాలలో" ఏ.జి. బి.ఎస్సి ఫైనలియర్ చదువుతున్నాడు. తండ్రి చిత్తూరు జిల్లాలోని పాకాల దగ్గర ఒక పల్లెలో వ్యవసాయం చేసేవాడు. జగదీశ్, అక్క ఇద్దరే సంతానము. సంతానం పరిమితమే... వ్యవసాయం మీదవచ్చే ఆదాయం అంతకన్నా పరిమితం!! తండ్రి జయన్నకు వ్యవసాయాధారిత కుటుంబం కావటంతో వ్యవసాయం మీద మక్కువతో జగదీశ్ ఈ చదువు ఎంచుకున్నాడు. ఏజి బిఎస్సి చదివి ప్రయోగాలు, పరిశోధనలతో సేంద్రీయ పద్ధతులతో సాగును చేసి, మంచి ఆరోగ్యకర పంటలు పండించి దేశానికి ఒక మంచి రైతుగా ఉండాలనే సదాశయంతో బాగా చదివి ఈ బాపట్ల కాలేజీలో సీటు సంపాదించుకున్నాడు. ఎంతైనా నీటి సౌకర్యం తక్కువైన రాయలసీమ జిల్లా వ్యవసాయదారులు, కష్టపడటము వరకే వారి పని. ఆపైన పంట వానల తీరును బట్టి ఉంటుంది జీవితము. పోయిన ఏడాది అప్పుచేసి కూతురు పెళ్ళి చేసాడు జయన్న. జగదీశ్ చదువుకు చేసిన అప్పు కూడా ఉంది.

ఆ ఏడాది అది టమోటా పంట కాలము. ఆ రోజు ఆదివారం సాయకాలం. జగదీశ్ హాస్టల్ గదిలో చదువుకుంటుంటే... ఊరి నుంచి ఫోన్ వచ్చింది. తండ్రి జయన్న ఆత్మహత్య చేసుకున్నాడనీ! కుప్పకూలిపోయాడు జగదీశ్! ఏమైంది?! ఇంతటి పరిస్థితి ఏమొచ్చింది?! ఈ సంవత్సరము చదువైపోతే తండ్రికి అండగా ఉందామనుకున్నాడే!! టమోటా పంట వేసాను, దిగుబడి కూడా బాగా వచ్చిందన్నాడు మరి!! ఇంతలో ఏమైంది? హుటాహుటిన ఊరెళ్ళి పోయాడు జగదీశ్.

అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాక విషయం ఆరాతీస్తే... "టమోటాలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని చెప్పారు. 60వేలు ఖర్చుపెట్టి సాగు చేసిన పంట జయన్నది. మొదట్లో 20వేల రూపాయల దాకా వచ్చింది. ఆ తరువాత 15 రోజులు వరుసగా ధరలు పడిపోయి ఆటో బాడుగలకు కూడా రానంతగా కిలో రూపాయకు కూడా పడిపోయి ఎదురు చేతినుంచి డబ్బు పెట్టు కోవాల్సి వచ్చింది. మార్కెట్‌లో చిన్న ట్రాలీ ఆటోకు సరిపోయే పంట కొనుగోలు చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు మిగిలిన పంట మాకు సంబంధము లేదని చెప్పారు. ఇదే అదనుగా వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసారు. రైతులంతా పంటను రోడ్లపై పారవేసి నిరసనలు, ఆందోళనలు చేసారు. జయన్నకు కూతురి పెళ్ళికి, కొడుకు చదువుకు చేసిన అప్పు కళ్ళముందు మెదిలి ఒత్తిడితో తనువు చాలించాడు.

ఇక జగదీశ్ చాలా పట్టుదలతో ఆ సంవత్సరం చదువు పూర్తి చేసి గ్రామానికి వచ్చాడు. ఇంటర్నెట్ ద్వారా ఈ టమోటా పంట వినియోగం గురించి పరిశోధించాడు. అనంతపురం జిల్లా రెడ్డిపల్లి లోని "కృషి విజ్ఞాన కేంద్రం" గురించి ఆరాతీసాడు. అక్కడికి వెళ్ళి ఓ ఆరు నెలలు ఉండి చాలా పంటల వినియోగం గురించి తెలుసు కున్నాడు. దీనిలో భాగంగా ధర పడిపోయిన టమోటాలను పార వేయకుండా వాటిని ఒరుగులుగా, పొడిగా ఎలా చేసి, నిల్వ ఉంచి అమ్మవచ్చునో, వాడవచ్చునో తెలుసు కున్నాడు. అలాగే మిగతా పంటలను కూడా సేంద్రీయ పద్ధతిలో ఎలా పండించాలో, సహజ ఎరువులతో పంటలు పండించడాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకున్నాడు.

తరువాత తన ఊరు వచ్చి వ్యయసాయంలో తనకున్న తెలివి తేటలతో, వినూత్న సహజ పద్ధతులలో వ్యవసాయం చేయటమే కాకుండా... తన పల్లె రైతులలో కూడా వికాసం కలిగించాడు. ఇప్పుడా ఊరిలో 75% సేంద్రీయ సాగు పద్ధతే ఉంది. ఇప్పుడా ఊరి రైతులు టమోటా ధర పడిపోతే రోడ్డుమీద వేయరు! టమోటా ఒరుగులు చేసి ఆ ఒరుగులను కొన్నింటిని పొడిగా తయారుచేసి అమ్ముకుంటారు. 45 రోజులపాటు నిలవచేసి అమ్మే వీటిలో "తాజా టమోటాల"లాగే విటమిన్ సి, లైకొపెన్ తదితర పోషకాలు పుష్కలంగా ఉన్నాయని నిరూపించాడు జగదీశ్. అదీకూడా "వ్యవసాయ విశ్వ విద్యాలయ నాణ్యతా నియంత్రణ కేంద్ర పరీక్షల ద్వారా"!! పైగా రుచిలో కూడా ఎటువంటి తేడాలేదు తాజా పండ్లకూ - వీటికి. కె.జి.టమోటాల నుంచి 60 గ్రాముల ఒరుగులు తయార వుతాయి. ఒరుగులను పొడిచేయవచ్చు. కె.జి. టమోటాల నుంచి 500 గ్రాముల పొడి తయారువుతుంది!

ఈ దేశంలో పెరిగిన కూరగాయల ధరలు "వినియోగదారుడి నడ్డి విరిస్తే" తరిగిన ధరలు "అన్నదాతను" రోడ్డున పడేసి ప్రాణాలు తీస్తున్నాయి. ముఖ్యంగా టమోటా రైతు నిలకడలేని ధరలతో ఏటా నష్టాలనే చవి చూస్తున్నాడు. అందులోనూ రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఈ టమోటా సాగు అత్యధికంగా రాయలసీమ జిల్లాలలోనే అందులోనూ చిత్తూరు జిల్లా ఈ పంట సాగుకు పెట్టింది పేరు. ఈ నేపథ్యంలోనే జగదీశ్ ప్రతి ఆదివారం టమోటా రైతులకు సాగు విషయంలోనూ, ధరపడిపోతే దాని వినియోగ విషయంలోనూ మోటివేషన్ తరగతులు తీసుకుంటూ ఉంటాడు. తన తండ్రిలాగా ఎవరూ ప్రాణాలు తీసుకునే పరిస్థితి రాకూడదనేది జగదీశ్ ముఖ్య ఆంతర్యము. జగదీశ్ మనసులో "నా ఈ వ్యవసాయాధారిత దేశానికి రైతే వెన్నెముక ఎప్పటికీ"!!



# విద్యారంగ – ఆర్థిక సమస్యల సాధనకై పోరుబాట



కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

పాలకుల వైఖరి కారణంగా గడచిన ఐదేళ్ళ కాలంలో విద్యారంగ సమస్యలతోబాటు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ఆర్థికపరమైన సమస్యలు కూడా అపరిష్కృతంగా మిగిలిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతుందని ఆశించినా అడుగు ముందుకు పడడం లేదు. అందరిలో ఒక నిరుత్సాహపూరితమైన వాతావరణం నెలకొంది.

గత ప్రభుత్వం చేపట్టిన విద్యారంగ సంస్కరణలు సత్ఫలితాలు ఇవ్వకపోగా ఉపాధ్యాయులపై పనిభారం పెంచాయి. మౌలిక సౌకర్యాల పేరిట వెచ్చించిన వేలకోట్లు వృధా అయిపోతున్నాయి. పాఠశాల నిర్వహణలో తెచ్చిన మార్పులు తల్లిదండ్రులకు రుచించ లేదు. పైగా ప్రభుత్వ బడులకంటే ప్రవేట్ పాఠశాలలే మెరుగనే భావం వారిలో కలిగింది. ఫలితంగా గత నాలుగేళ్ళ కాలంలో 10లక్షలకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వీడిపోయారు. రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లోకంటే ప్రవేట్ పాఠశాల ల్లోనే విద్యార్థుల నమోదు ఎక్కువగా కన్పిస్తోంది.




తమ బిడ్డల భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలూ ప్రభుత్వ పాఠశాలవైపు చూసేలా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విద్యా ప్రవేటీకరణవైపు వేగంగా అడుగులు వేస్తున్నాయి. "నాణ్యమైన విద్య" పేరుతో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ఆలోచనలకు అను గుణంగా చేపడుతున్న మార్పులు సైతం ఇందుకు మినహాయింపు కావు. ప్రతి గ్రామ పంచాయితీలో 5తరగతులకు 5గురు టీచర్లు ఉండే విధంగా జరుగుతున్న మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు మిగిలిన పాఠశాలల మనుగడకు ముప్పు తెచ్చేదిగా ఉంది. ప్రాథమికోన్నత పాఠశాలలు అవసరం లేదనే ఆలోచన బాలికల విద్యకు శరాఘాతంగా మారనుంది. ప్రభుత్వ ఆలోచనలో మార్పు రాకుంటే ప్రభుత్వ విద్యారంగం స్వల్పకాలంలోనే కనుమరుగయ్యే ప్రమాదం ముంచుకొచ్చింది.

ప్రతీ పంచాయితీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఉండాల్సిందే. ఆ విధంగా రాష్ట్రంలోని 13,325 గ్రామ పంచాయితీలలో మోడల్ ప్రైమరీ స్కూల్సు ఏర్పాటు చేయాలి. 5తరగతులకు 5గురు టీచర్లతోబాటు 5తరగతి గదులు, అన్ని సౌకర్యాలు ఉండే విశాలమైన పాఠశాలగా తీర్చిదిద్దాలి. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలి. అన్ని పంచాయితీలలో సాధ్యం కాకుంటే విడతలవారీగానైనా ఏర్పాటు చేయాలి. కాని, మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు పేరుతో మిగిలిన పాఠశాలలను నాశనం చేయకూడదు. ప్రాథమికోన్నత పాఠశాలలు 60పైబడి విద్యార్థులు ఉంటే హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలి. లేకుంటే వాటిని యధాతథంగా కొనసాగించాలి. హైస్కూళ్ళలో సమాంతర మీడియం కొనసాగించాలి. ఉపాధ్యా యులపై పనిభారం ముఖ్యంగా యాప్‌ల భారం తగ్గించాలి. ప్లస్ టూ తరగతులను హైస్కూళ్ళలో కొనసాగించాలి. మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలలవైపు ప్రజల అందరూ చూసే విధంగా వాటిని తీర్చిదిద్దాలి. కాని, ప్రభుత్వ చర్యలు విద్యా ప్రవేటీకరణను వేగవంతం చేసే విధంగానే ఉంటున్నాయి.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 'అమ్మఒడి'; 'తల్లికి వందనం' లాంటి పథకాలు ప్రభుత్వాలు ఎక్కువ కాలం కొనసాగించలేవు. అలాంటప్పుడు భవిష్యత్‌లో ప్రభుత్వ పాఠశాలలు లేకుంటే బడుగు బలహీన వర్గాల పరిస్థితి ఏమిటి? కాబట్టి ప్రభుత్వ పాఠశాలలు నిలుపుకునేందుకు ఏమి చేయాలనేది ప్రజలు, సమాజం ఆలోచించేలా మన ఉద్యమం ఉండాలి.

ఇక ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రయోజనాలు సైతం ప్రభుత్వాల నిరాదరణకు గురి అవుతు న్నాయి. ప్రతీనెలా జీతం చెల్లించడమే తమ బాధ్యత అన్నట్లు ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఉద్యోగులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందడం లేదు. అడపాదడపా కొన్ని నిధులు విడుదల చేసినా ఉద్యోగుల బకాయిలు వేలకోట్లలో పేరుకుపోయాయి. గత ప్రభుత్వ కాలంలో పేరుకున్న 20వేల కోట్ల బకాయిలు ఇప్పుడు 30వేల కోట్లకు చేరుకున్నాయి. ఈ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని స్థితి నెలకొంది. వేతన సవరణకు సంబంధించి 12వ పిఆర్‌సి కమీషనర్ రాజీనామా చేసి 9 నెలలు గడిచినా ఇప్పటివరకు వేరొకరిని ఆ స్థానంలో నియమించలేదు. పిఆర్‌సి కమీషనర్‌ను ఎప్పుడు నియమిస్తారో, ఉద్యోగులకు పిఆర్‌సి ఎప్పుడు అమలు చేస్తారో తెలియకుండా ఉంది. గత పిఆర్‌సిలకంటే ఎక్కువ కాలం ఇప్పుడు ఉద్యోగులు నష్టపోవలసి వస్తుంది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క డిఏ అయినా ప్రకటించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరికి అద్దం పడుతుంది.

01.09.2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన ఉద్యోగులు రాష్ట్రంలో దాదాపు 11వేలమంది ఉన్నారు. అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం నూతన పెన్షన్ విధానం అమలుకు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన

వారికి పాత పెన్షన్ విధానం అమలు చేస్తే మన రాష్ట్రంలో కేవలం ముగ్గురు ఐఏఎస్‌లకు మాత్రమే అమలు చేసారు. మిగిలిన వారి గురించి కనీసం స్పందించడం లేదు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రయోజనాలు ప్రభుత్వాలకు పట్టకుండా పోతున్నాయి. కనీసం రిటైర్ అయిన వారిపైన అయినా కనికరం లేదు. పెన్షన్ ప్రయోజనాలలో 50% చెల్లించి మిగతా వాటిని నెలల తరబడి వాయిదా వేస్తున్నారు. కోవిడ్ కాలంలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు లేవు.

ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) సంకల్పించింది.రాష్ట్ర స్థాయిలో విజయవాడ, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, కర్నూలు 5 ప్రాంతాలలో సదస్సులు నిర్వహించడం ద్వారా కార్యకర్తలను ఉద్యమానికి సన్నద్ధం చేయాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఇప్పటికే విజయవాడ, రాజమండ్రి, శ్రీకాకుళంలో సదస్సులు జరిగాయి.

**విజయవాడలో...**

2025 మార్చి 16వ తేదీన విద్యారంగ, ఆర్థిక సమస్యల సాధనకై మొదటి పోరుబాట సదస్సు రాష్ట్ర కేంద్రమైన విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సదస్సుకు యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పాలకుల వైఖరి కారణంగా గత 5ఏళ్ళుగా విద్యారంగంతో బాటు ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలల గడువు గడుస్తున్నా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు విద్యారంగ సమస్యలు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఉద్యోగుల ఆర్థిక సమస్యలను ఒక్కటొక్కటిగా వివరించారు. సదస్సుకు కృష్ణా, ఎన్.టి.ఆర్.విజయవాడ, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్య యులు పాల్గొన్నారు.

**రాజమండ్రిలో...**

2025 మార్చి 23న పోరుబాట రెండవ రాష్ట్ర సదస్సు శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం, రాజమండ్రిలో జరిగింది. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన టీచర్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రస్తావించిన అంశాలు వివరించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అమరజీవులు అప్పారి వెంకటస్వామి, వత్సవాయి సూర్యనారాయణ రాజు, భగత్‌సింగ్‌లకు నివాళులర్పించారు. దేశ విదేశాల్లో ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న గడ్డు పరిస్థితులు వివరిస్తూ వాటిని ఎదుర్కొవడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కోరారు.

సదస్సుకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి అధ్యక్షత వహించారు. విద్యారంగ, ఆర్థిక సమస్యలపై ఉద్యమిం చాల్సిన పరిస్థితులను యుటియఫ్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ వివరించారు. అందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని కోరారు.

ఈ రాజమండ్రి సదస్సుకు తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, ఎ.ఎస్.ఆర్.పాడేరు, పశ్చిమగోదావరి జిల్లాల నుండి 1000పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళంలో...**

2025 మార్చి 31న పోరుబాట మూడవ రాష్ట్ర సదస్సు అంబేద్కర్ ఆడిటోరియం, శ్రీకాకుళంలో జరిగింది. సదస్సుకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు అధ్యక్షత వహించారు. విద్యారంగ, ఆర్థిక సమస్యలపై ఉద్యమిం చాల్సిన పరిస్థితులను యుటియఫ్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ వివరించారు. ఈ సదస్సుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, విశాఖ, అనకాపల్లి, పాడేరు జిల్లాల నుండి 800పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కదిలిన జెఏసి ...**

యుటియఫ్ పోరుబాటకు పిలుపు ఇచ్చిన వెంటనే ఏపిజెఏసిలో కదలిక వచ్చింది. 2025 మార్చి 17వ తేదీన కె.వి.శివారెడ్డి అధ్యక్షతన ఏపి ఎన్‌జిఓ కార్యాలయంలో జెఏసి సెక్రటేరియేట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెఏసి సెక్రటరీ జనరల్ కె.యస్.యస్.ప్రసాద్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఏపిజెఏసి డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన ఎ.విద్యాసాగర్, జెఏసి సంఘాల నేతలు జి.హృదయ రాజు, ఎం.రఘునాధరెడ్డి, ఎన్.చంద్రశేఖర్, డి.చంద్రశేఖర్, వై.శ్రీనివాస రావు, సిహెచ్.మంజుల తదితరులు బలపరచారు.

ఈ సందర్భంగా ఉన్న సమస్యలను ప్రభుత్వానికి నివేదించాలని, స్పందించని పక్షంలో ఉద్యమానికి సిద్ధంకావాలని ఏపిజెఏసి నిర్ణయిం చింది. అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో శివారెడ్డి, కె.ఎస్.ఎస్. ప్రసాద్, ఎ.విద్యాసాగర్ ఉద్యోగుల సమస్యలు మీడియా ద్వారా ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. 12వ పిఆర్‌సి వెంటనే పునరుద్ధరిం చాలని, 29% ఐ.ఆర్.ప్రకటించాలని, పెండింగ్ డిఏలలో కనీసం ఒక్క డిఏ అయినా వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగు బకాయిలు పరిష్కారానికి రోడ్‌మ్యాప్ ప్రకటించాలని, దాదాపు 15 డిమాండ్లపై ఏపి జెఏసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది. డిమాండ్లపై మార్చి 21వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జెఏసి తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

**స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం...**

యుటియఫ్ పోరుబాట సదస్సులు విజయవంతం కావడం, ఏపి జెఏసి ఉద్యమించడం గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి 6200 కోట్ల రూపాయల బకాయిలు వెంటనే విడుదల చేసారు. ఫిబ్రవరి 2025 వరకు ఉన్న పిఎఫ్, ఏపిజిఎల్ఐ బకాయిలు దాదాపు 2300 కోట్లు, సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వ ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ 3500 కోట్లు విడుదల అయ్యాయి.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇదే సమయంలో 12వ పిఆర్‌సి కమీషన్ నియమించడం, మిగిలిన 25వేల కోట్ల బకాయిలు విడుదలకు, 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ జరిగే వరకు పోరుబాట సాగుతుంది.

# ప్రజా గొంతుక పిడిఎఫ్




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007లో శాసనమండలి తిరిగి పునరుద్ధరించిన తరువాత జరిగిన టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటియఫ్, సిఐటియు తదితర ఉపాధ్యాయ, ప్రజా సంఘాలతో మద్ధతుతో పోటీ చేసిన 8మంది అభ్యర్థులలో 7గురు గెలుపొంది చారిత్రాత్మక విజయం సాధించారు. చుక్కారామయ్య, ప్రొ॥ కె.నాగేశ్వర్, డి.రామిరెడ్డి, వి.బాలసుబ్రహ్మణ్యం, కె.యస్. లక్ష్మణరావు, కె.జార్జివిక్టర్, ఎంవిఎస్ శర్మ శాసనమండలిలో పిడిఎఫ్ గ్రూప్‌గా ఏర్పడ్డారు. ఆ తరువాతకాలంలో డా॥ ఎం.గేయానంద్, వై.శ్రీనివాసులు రెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు, ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జీ, బి.గోపీమూర్తి పిడిఎఫ్ తరపున గెలుపొందారు. గత 18 సం॥లుగా పిడిఎఫ్ శాసనమండలిలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు, నిరుద్యోగులు, కాంట్రాక్ట్-ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అసంఘటితరంగ కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు, కౌలు రైతులు, వ్యవసాయరంగం, ఇరిగేషన్, వివిధ సామాజిక తరగతులు, మహిళలు మొ॥ వారి సమస్యలను శాసన మండలిలో ప్రశ్నించడం, ప్రాతినిధ్యం చేయడం, సభ వెలుపల జరిగే ఉద్యమాలకు మద్ధతు తెలపడం చేస్తూ ప్రజా గొంతుకగా, బాధితుల వాణి వినిపించింది.

## ఉపాధ్యాయ, విద్యారంగం

ప్రభుత్వ విద్యారంగ పరిక్షణకు, ఉపాధ్యాయ ప్రయోజనాలు కాపాడాటానికి పిడిఎఫ్ ప్రత్యేక కృషి చేసినది. అప్రంటీస్ విధానం రద్దు కోసం ఇందిరాపార్క్‌వద్ద ఎమ్మెల్సీలు కె.యస్.లక్ష్మణరావు, వై.శ్రీనివాసులు రెడ్డి, యుటియఫ్ రాష్ట్ర నాయకులు ఎన్.నారాయణ 8 రోజులపాటు చేసిన ఆమరణ నిరాహారదీక్ష విజయవంతమై అప్రంటీస్ విధానం రద్దు చేసారు. అప్రంటీస్ చేసిన రెండేళ్ల కాలానికి 2 నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని యుటియఫ్ పెట్టిన డిమాండ్‌కు పిడిఎఫ్ మద్ధతు ఇచ్చినది. డిమాండ్ ఆమోదించబడి 1,50,000 మంది ఉపాధ్యాయులు లబ్ధి పొందారు.

2009లో అనేక సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు పిడిఎఫ్ కృషి వలన ఇవ్వబడి సుమారు 39వేలమంది ఒకేసారి ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు పొందారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధనలో భాగంగా ఆనాటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకులు ప్రాతినిధ్యం చేసారు. సర్వీసు రూల్సు సవరణకు అనుమతి సాధించారు.

అనేక ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేసారు. ఆర్ఎంఎస్ఏ పథకంలో భాగంగా హైస్కూళ్లకు ఎక్కువ నిధులు రావడానికి ఢిల్లీలో కృషి చేసారు. పిఆర్‌సి కమీషనర్లకు పిడిఎఫ్ తరపున కూడా అనేక సూచనలు, సలహాలు అందించారు.

సిపిఎస్ రద్దు కోసం జరిగిన అనేక ఉద్యమాలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పాల్గొని అరెస్టులు అయ్యారు. వారిపై ఇప్పటికీ పోలీస్ కేసులు కొనసాగుతున్నాయి.

గత ప్రభుత్వం జిఓ నం.117, 3,4,5 తరగతుల విలీనం ద్వారా ప్రాథమిక విద్యను సంక్షోభంలోకి నెట్టినప్పుడు ఇచ్ఛాపురం నుండి హిందూపురం దాకా బడికోసం బస్సు యాత్ర నిర్వహించి, పాఠశాలల పరిరక్షణలో కీలక పాత్ర పోషించినది. అనేక చోట్ల పాఠశాలలు విలీనం కాకుండా కృషి చేసినది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా విద్యా వికాస వేదిక ఏర్పాటు చేసి, ముఖ్య పాత్ర వహిస్తూ కృషి చేసారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వాలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఒత్తిడి తెచ్చారు.

## ఇతర పాఠశాలలు, కళాశాలలు

రాష్ట్రంలో వివిధ యాజమాన్యాలలో పనిచేస్తున్న పాఠశాలలు, కళాశాలలు, ఉపాధ్యాయుల, అధ్యాపకుల హక్కుల కోసం కృషి చేసారు. మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 164 మోడల్ స్కూల్స్ 2013లో ఏర్పడినప్పటి నుండి వాటి గురించి అనేక విషయాలు ప్రభుత్వం దృష్టికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తెచ్చారు. 352 కెజిబివిలలో పనిచేస్తున్న సిబ్బందికి ఎంటిఎస్ ఇవ్వాలని, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మ జ్యోతిరావుపూలే బిసి సంక్షేమ గురకులాలలో పనిచేస్తున్న సిబ్బంది కోసం అనేక ప్రాతినిధ్యాలు చేసారు. ఏపి రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీకి వేతనాలు పెంచాలని కోరారు. ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలు

మెర్జింగ్ వలన ఏర్పడిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను ముఖ్యంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను ఎప్పటికప్పుడు పిడిఎఫ్ పని చేసింది. ప్రభుత్వ దృష్టికి తెచ్చింది. జిఓ 114ను అమలు చేయాలని శాసనమండలిలో కోరారు. 1998 డిఎస్‌సి, 2008 డిఎస్‌సిలలో నష్టపోయి, ఎంటిఎస్ ఉద్యోగాలు పొందిన వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

## కార్మిక, ప్రజా సంఘాల ఉద్యమాలకు మద్దతు

గత 18 సం॥లుగా సిఐటియు, రైలు సంఘం, కౌలురైతు సంఘం, ఎస్‌ఎఫ్ఐ, డివైఎఫ్ఐ వంటి కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలకు, ఆందోళనలకు సంపూర్ణ మద్దతు అందించారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడీలు, మెడికల్ & హెల్త్ ఉద్యోగులు, కౌలు రైతులు మొ॥ వారు నిర్వహించిన ఉద్యమాలకు మద్దతు తెలపటమేకాక, శాసనమండలిలో వారి సమస్యలపై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రస్తావన చేసారు. ఉదాహరణకు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 42 రోజుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించటమేకా, సమ్మె పూర్తయ్యేవరకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అండగా నిలబడ్డారు. జాబ్ క్యాలెండర్ కోసం, జాబ్ నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగ యువత చేసిన అన్ని ఉద్యమాలకు సంపూర్ణ మద్దతుగా ఉన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మరియు ఇతర సమస్యలపై విద్యార్థి సంఘాలు చేసిన ఉద్యమాలకు అండగా ఉన్నారు.

## రాజ్యాంగ హక్కుల పరిరక్షణ

పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాజ్యాంగ లక్ష్యాలకు, ఆదర్శాలకు కట్టుబడి పనిచేసారు. రాజ్యాంగ లక్ష్యాలైన ఫెడరలిజం, సెక్యులరిజం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, భావప్రకటే స్వేచ్ఛ మొ॥ వంటివి ముందుకు తీసుకువెళ్లడానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కృషి చేసారు. లౌకిక వాదం సంరక్షణ కోసం జరిగిన ఉద్యమాలలో పాల్గొన్నారు. ఉద్యమాలు చేస్తున్న సందర్భంలో ప్రభుత్వాలు నిరసన తెలపడానికి కూడా అనుమతి ఇవ్వని అనేక సందర్భాలలో ప్రజాస్వామ్య హక్కుల కోసం అరెస్టులు అయ్యారు.

## ప్రత్యామ్నాయ రాజకీయ విధానం

గత 3 దశాబ్దాలుగా భారత రాజకీయాలు కార్పొరేట్ రూపాన్ని సంతరించుకున్నాయి. కార్పొరేటైజేషన్ ఆఫ్ పాలిటిక్స్‌లో ప్రధాన రాజకీయ పార్టీలు శాసన సభకు 30కోట్లు, లోక్‌సభకు 70 కోట్లపైగా ఖర్చు పెట్టే వారికే అభ్యర్థిత్వాలను ఇస్తున్నాయి. రాజకీయాలు మొత్తం వ్యాపారమయమై 'క్రోనీ కాపిటలిజం' అమలు జరుగుతున్నది. ప్రకృతి సంపద దోపిడీ జరుగుతున్నది. ఖనిజ సంపద, ఇసుక, మద్యం, అటవీ సంపద ఆదాయ వనరులుగా మారాయి. ఇటువంటి రాజకీయ నేపథ్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాజకీయంలో జాతీ యోద్యమ వారసత్వ విలువలను అనగా నిజాయితీతో, సామాజిక నిబద్ధాలతో కూడిన విలువలను పాటిస్తున్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలు ఇప్పుడు దేశానికి అవసరం.

గత 18 ఏళ్లుగా ఉమ్మడి రాష్ట్రంలోనూ, విభాజిత ఆంధ్రప్రదేశ్ లోనూ నిర్వహించిన పాత్ర దృష్ట్యా, ప్రజల గొంతుకగా పిడిఎఫ్ పాత్ర కొనసాగవలసిన అవసరమున్నది. దీనికోసం చైతన్య వంతమైన కృషి జరగాలి.



# బ్రతికి ఉన్న చేప మాదిరి...



ఎస్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

కుల, మత, ప్రాంత, భాషాభేదం లేని దోపిడీ రహిత స్వామ్యవాద దేశంగా భారతదేశం అభివృద్ధి కావాలి" అనేది యుటిఎఫ్ ఆశయం. దేశం ప్రగతిశీలంగా అభివృద్ధి కావాలంటే విద్యారంగానిదే కీలక పాత్ర. ఉపాధ్యాయుడే సమాజ నిర్మాత. అట్టి ఉపాధ్యాయ సంక్షేమానికి యుటిఎఫ్ కృషి చేస్తుంది.

అధ్యయనం, అధ్యాపనం సామాజిక స్పృహ కర్తవ్యాలుగా స్వీకరించింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రజల సమస్యల పరిష్కారంతో ముడిపడి ఉంటాయని, అభ్యుదయ, ప్రజాస్వామిక సంఘాలతోనూ, ఉద్యమాలతోనూ పరస్పరం సహకారాన్ని అందించుకోవాలనేది యుటియఫ్ భావజాలం. భిన్న రాజకీయ దృక్పథ కలిగిన కలిగిన వారు యుటిఎఫ్‌లో సభ్యులుగా ఉండవచ్చని, ఆ,యా ఎన్నికల్లో ఎవరి అభీష్టాన్ని అనుసరించి వారు ఓటు వేసుకునే స్వేచ్ఛ ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఘం నిర్ణయించిన ఉద్యమ అభ్యర్థులను బలపరచాలని పాలసీపత్రంలో రూపొందించుకున్నాము.

ఉపాధ్యాయులలో ఉన్న వ్యక్తిగత చైతన్యం, సంఘ చైతన్యంగా.. సంఘ చైతన్యం సామాజిక చైతన్యంగా, సామాజిక చైతన్యం వర్గ చైతన్యంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలి. సమిష్టి నిర్ణయం చేసి వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలి.

**ఆశయం దిశగా....**

పునాది శాఖల నుండి రాష్ట్ర స్థాయి వరకు సభ్యత్వాలు, నిర్మాణాలు, బాధ్యతలు, ఆ,యా స్థాయిలో ఉన్న అధికారులకు ప్రాతినిధ్యాలు, అవసరమైన సందర్భంలో పోరాటాలు చేస్తున్నాము. వీటి ద్వారా ఉపాధ్యాయ హక్కుల్ని నిరంతరం కులం, మతం, ప్రాంతం, భాష, ఉపాధ్యాయుల కేడర్‌తో సంబంధం లేకుండా ఉపాధ్యాయులందరి యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాము.

రిగ్రూపింగ్ స్కేల్స్, అప్రెంటిస్ విధానం రద్దు, కౌన్సిలింగ్ విధానం సాధన, పిఆర్‌సిలలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాము.

**సమాజంలో...**

భిన్నభిప్రాయాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడానికి సంఘ నిర్మాణం క్రియాశీలకం. ప్రతి నెల సమావేశం, గత కార్యక్రమాలను సమీక్షించుకోవడం, భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకోవడం, కర్తవ్యాలు అమలుకు ఐక్యంగా పనిచేయటం చేయాలి. సమాజంలో వివిధ ప్రజలపై ప్రభావితం చేసే రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై నిరంతరం అధ్యయనం చేయాలి.

ఉపాధ్యాయులలో చైతన్యం నింపడానికి సెమినార్లు సదస్సులు, స్టడీ సర్కిల్స్, శిక్షణ తరగతులు, ప్రాంతీయ సమావేశాలు నిర్వహించడం చేయాలి.

**యుటియఫ్ భావజాలం తగ్గితే**

ఉపాధ్యాయులు సమాజంలో భాగంగా ఉంటారు.. ఆశల పల్లకి లాంటి సమాజ ప్రభావాలు ఊరిస్తూ ఉంటాయి. రోగనిరోధక శక్తి తగ్గితే అన్ని రకాల జబ్బులు ఆవహించినట్లు యుటిఎఫ్ భావజాలం తగ్గితే సమాజంలో ఉన్న రకాల జబ్బులు నిన్ను ఆవహిస్తాయి. ప్రశ్నించడం అవసరం లేదు. నీకు అన్ని ఎప్పుడో తెలిసిపోయాయి, పాటించడమే మాత్రమే చేయాలనే భావజాలం ఆవహిస్తుంది. వ్యక్తిగత డిమాండ్లు, వ్యక్తిగత సౌలభ్యాలవైపే మాట్లాడుకోవడం జరుగుతుంది. కులతత్వం, మతతత్వం, భాష తత్వాలు ముందుకు వచ్చేసాయి.

ఒక సైన్సు ప్రకారం భూమి మీద ఎక్కడా శూన్య ప్రదేశం ఉండదు. ఒక పదార్థం ఒకచోట నుండి తొలగిస్తే మరొక పదార్థం ఆస్థానంలోకి అక్రమిస్తుంది. గ్లాసుని చూపిస్తే ఇది ఖాళీగా ఉందంటారు కొందరు. కానీ దాంట్లో గాలి ఉంటుంది తప్ప ఖాళీ ఉండదు. యుటిఎఫ్ భావజాలం తగ్గితే అరాచక భావజాలం ఆవరిస్తుంది.

**ఏం చేయాలి...**

50 సం॥ల కాలంలో యుటియఫ్ భావజాలం అనేక నిర్బంధాలను, అటుపోట్లను, ఎదుర్కొని నిలబడింది. ఈ భావజాలం కోసం తన సెలవులను, జీవితాన్ని, జీతాన్ని కూడా వదులుకునే కార్యకర్తలని తయారు చేసుకుంది. ఇప్పుడు ఈ భావజాలం స్థానంలో వ్యక్తిగత అంశాలు వస్తున్నాయి. కొందరు రకారకాల ధర్మాలను ముందుకు తెస్తున్నారు. కాని, 1950 జనవరి 26 నుండి అమలులో ఉన్న భారత రాజ్యాంగ ధర్మమే అందరూ అనుసరించాల్సిన అసలు ధర్మం. సమానత్వం, సమిష్టి తత్వం, భిన్నత్వంలో ఏకత్వం లాంటి అంశాలు నేటి తరానికి బోధించాలి. ఉపాధ్యాయులు ఆచరించాలి. ఏ దేశంలో లేని మనం దేశంలో మాత్రమే ఉన్న కులాన్ని బడి ఛాయలకు రానివ్వకూడదు. మన కులం, మతం, ఆచార వ్యవహారాలు అన్ని ఇంటి దగ్గరే తలుపుకి తాళంవేసి బడిలో మాత్రం సమానత్వ భావనను నేర్పాలి.

ప్రభుత్వ బడికి వచ్చిన ప్రతి పిల్లవాడికి నాలుగు అక్షరాలు, నాలుగు లెక్కలు, ఆయా తరగతుల వారి సామర్థ్యాలు ఖచ్చితంగా వచ్చేటట్లు చూడాలి. అవసరమైతే బడి సమయానికి అదనంగా ఒక గంట పని చేయడానికి సిద్ధపడాలి.

సమాజంలో వస్తున్న ప్రతి మార్పు ఎవరి ప్రయోజనం కోసం జరుగుతుందో అధ్యయనం చేయాలి. రోజువారీ ఉపాధ్యాయుల సమస్యల మీద కార్యక్రమాలు, కార్యాచరణ చేస్తూనే స్టడీ సర్కిల్స్, స్టడీ క్లాసులు, సెమినార్లు, సదస్సులు, శిక్షణ తరగతులు నిర్వహించాలి. చచ్చిన చేపలాగా వాలు నీటిలో కొట్టుకుపోవడమా... బ్రతికిన చేపలాగా ఎదురు తిరిగి పోరాటం చేయటమా తేల్చుకోవాల్సింది మనమే.

# ప్రజాస్వామిక భాషా విధానం కావాలి




2025 ఫిబ్రవరి 15న కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ కాశీలో త్రిభాషా సూత్రాన్ని అమలు చేయని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను చెల్లించ బోమని ప్రకటించారు. తమిళనాడు త్రిభాషా సూత్రాన్ని అమలు చేయకపోతే సమగ్ర శిక్ష కింద రావలసిన 2152 కోట్లు నిధులు మంజూరు చేయము అని కూడా చెప్పారు. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ స్పందిస్తూ త్రిభాషా సూత్రాన్ని తమిళనాడు అమలు చేయదని, ఆ మాటకు వస్తే ఉత్తర భారత దేశంలో త్రిభాషా సూత్రం అమలవుతుందా? అని ఎదురు ప్రశ్నించారు. ఉత్తర భారత దేశంలో అమలు కాని త్రిభాషా సూత్రాన్ని దక్షిణ భారత దేశంపై రుద్దడాన్ని అంగీకరించమని ఖరాఖండిగా చెప్పారు. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నదని, విద్యపై కేంద్రం పెత్తనం ఏమిటి? అని ప్రశ్నించారు. రాజ్యాంగంలో త్రిభాషా సూత్రం ఎక్కడ ఉందో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు.

ధర్మేంద్ర ప్రధాన్, ఎం.కె.స్టాలిన్ మధ్య జరుగుతున్న వాగ్వి వాదంలోకి మన రాష్ట్ర మంత్రులు ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని హిందీ నేర్చుకుంటే తప్పేమిటి? అని వాదిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం మూడు కాదు ఐదు భాషలు నేర్పిస్తామంటూ మాట్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో త్రిభాష సూత్రంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని యుటియఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 20వ తేదీన విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించడ జరిగింది.

ఈ సందర్భంగా పిడిఎఫ్ పూర్వ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ "ఎవరైనా భాషను అవసరం మేరకు మాత్రమే నేర్చుకుంటారు. ఎక్కువ భాషలు నేర్చుకోవాల్సి రావడం పిల్లలకు భారంగా మారుతుందే తప్ప ఎలాంటి అదనపు ఫలితాన్ని ఇవ్వదు. అందువల్ల మొదట మాతృభాషపై పట్టు సాధించాలి. ఆ తర్వాతనే ఆంగ్లం, హిందీ లేదా మరే భాషైనా... ఏ భాష నేర్చుకోవడమైనా ఐచ్ఛికం కావాలి. దీన్నే త్రిభాషా సూత్రం అంటే అభ్యంతరం ఉండనవసరం లేదు.

ఆధునిక భారతీయ భాషల్లో ఏది తమ పిల్లలకు మూడవ భాషగా వుండాలో, అది ఏ తరగతి నుండి వుండాలో, ఏ లక్ష్యంతో ఏ మేరకు దాన్ని నేర్చుకోవాలో రాష్ట్రాలే నిర్ణయించుకుంటాయి. అంతే తప్ప దీనిపై కేంద్రం పెత్తనం సరికాదు.

త్రిభాష సూత్రం ఆచరణలో హిందీ ప్రాంతానికి ద్విభాషా సూత్రంగానే వుంది. వారు దక్షిణాది భాషలు ఐచ్ఛికంగానే అయినా నేర్చుకునే అవకాశం కల్పించాలి. సంస్కృతం కేవలం ఔత్సాహికులు మాత్రమే నేర్చుకుంటారు. దీన్ని త్రిభాషా సూత్రంలో భాగం చెయ్యడం సరైంది కాదు.

జాతీయ విద్యా విధానం-2020 మాతృభాష, ఇంటి భాషల ఆవశ్యకత గురించి, అభ్యసనంలో వాటి ప్రాధాన్యత గురించి చాలా చాలా చెప్పింది. అంతేకాదు మాతృభాషా మాధ్యమం గురించి కూడా ఎంతో చెప్పుకొచ్చింది. కాని, ఇదంతా కార్పొరేట్ విద్యాసంస్కృతి ముందు ఎందుకు వెలవెలపోతోందో లోతుగా చర్చించి వుంటే బాగుండేది. అంతిమంగా అవసరం, ఐచ్ఛికత అనేవి భాషలు నేర్చుకోవడంలో నిర్ణయకాలు కావాలి. అమలు చేసే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఇవ్వాలి" అన్నారు.

భాషకు, సంస్కృతికి, జాతికి మధ్య గల అవినాభావ సంబంధాన్ని జాతీయ విద్యా విధానం గుర్తించలేకపోయిందని విమర్శించారు. ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే భాషా విధానం మనలాంటి బహుళ భాషాసంస్కృతులున్న దేశంలో తీవ్ర సమస్యలను తెస్తుందని పేర్కొన్నారు.

రౌండ్‌టేబుల్‌లో పాల్గొన్న ఇతర వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్దేశించినట్లు ఫెడరల్ వ్యవస్థను, రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, ఫెడరల్ వ్యవస్థకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వం తను అనుకున్న విధానాలను రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులతో ముడి పెట్టడం అప్రజాస్వామికమని తెలియ జేసారు. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది కనుక, రాష్ట్రాల అభిప్రాయాలతో సంబంధం లేకుండా ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో మార్పులు, చేర్పులు, నిర్ణయాలు చేసే అధికారం లేదని వెల్లడించారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిర్వహించాలని చెబుతున్న త్రిభాషా విధానాన్ని విధిగా పాటించి తీరాలన్న బెదిరింపులూ, నిధుల నిలిపేస్తామన్న హెచ్చరికలూ ఎక్కడికి దారితీస్తాయో కూడా గుర్తించ లేకపోతోందని తెలిపారు. కేంద్రం తన వైఖరిని విడనాడి ఒక ప్రజాస్వామిక భాషావిధానానికి కట్టుబడాలని కోరారు.

ఫెడరల్ రాజ్యాంగానికి అనుగుణంగా త్రిభాష సూత్రంలో మూడవ భాషగా ఏ భాష నేర్చుకోవాలో రాష్ట్రాలకు స్వేచ్ఛనివ్వాలని, కేంద్రం ఎలాంటి పెత్తనాన్ని ప్రదర్శించరాదని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది.

ఈ రౌండ్ టేబుల్‌లో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఏపిటిఎఫ్ 1938 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.మాల్యాద్రి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరరావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్ కమార్, రాష్ట్ర ప్రచురణ విభాగం చైర్మన్ యం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# అవి సంస్కరణలు కావు... షాకులు





కె.సురేష్ కుమార్
ప్రధాన సంపాదకులు
ఐక్యఉపాధ్యాయ

1990వ దశకం లోనే మన దేశంలో నూతన ఆర్థిక విధా నాల ప్రవేశంతో ఆర్థిక సంస్కరణల పేరుతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మారిన విషయం తెలిసిందే. అప్పట్లోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో యూజర్ చార్జీలు, సాగునీటికి మీటర్లు వంటి సంస్కరణలతో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలోని ప్రజలు విలవిల్లాడిన సంగతి కూడా మరచిపోలేం. వాటన్నింటిలో విద్యుత్ సంస్కరణలు ప్రధానమైనవి. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు అప్పటికే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డును జెన్-కో, ట్రాన్స్-కో, డిస్కమ్ ల పేరుతో మూడు ముక్కలు చేసి వాటిపై ఆధిపత్యం చెలాయిం చేందుకు ఒక రెగ్యులేటరీ కమిషన్ ను ఏర్పాటు చేస్తూ చట్టం తీసుకొచ్చారు. దాని ఫలితంగా భారీగా పెరిగిన విద్యుత్ చార్జీల భారాన్ని తట్టుకోలేక ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా ఒకే సమస్యపై ఉద్యమించిన చారిత్రక సందర్భం అది. 2000 ఆగస్టు 28న హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న బషీర్ బాగ్ పోలీస్ కాల్పుల్లో ముగ్గురు యువకుల బలిదానం తెలుగు ప్రజల జ్ఞాపకాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అయితే సంస్కరణలు అమలు చేయాలనుకున్న ప్రతిసారి రాష్ట్ర ప్రభుత్వంప్రపంచ బ్యాంకు అప్పు కోసం పరిగెత్తడం, ప్రపంచ బ్యాంకు పెట్టే విషమ షరతులకు తలొగ్గడం, వాటిని బలవంతంగా ప్రజలపై రుద్దడం షరా మామూలు అయింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధుల్లో కోతలు పెట్టడం, ప్రపంచ బ్యాంకు ఇచ్చే రుణాలకు కౌంటర్ గ్యారెంటీకై రాష్ట్ర ప్రభుత్వాలపైన పెత్తనం చేయడం, తమ విధానాలు బలవంతంగా అమలు చేయాలని పట్టుబట్టడం, వాటికి ఒప్పుకోకపోతే నీతి ఆయోగ్ ద్వారా ఉత్తర్వులు ఇవ్వటం జరుగుతున్నది. ఇటీవల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణల ద్వారా ప్రమాదకర సంస్కరణలకు శతవిధాల ప్రయత్నిస్తున్నది. ఇలా సామ,దాన, భేద, దండోపాయాల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పై పెత్తనం చెలాయిస్తున్నది. విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో ఏర్పడిన ప్రభుత్వాలు కేంద్రంలో ఉన్న బిజెపితో భాగస్వామిగా ఉండడము లేదా అంటకాగడం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా విద్యుత్ సంస్కరణలు నిరాటంకంగా అమలవుతున్నాయి. భారాలు అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయి. విద్యుత్ పంపిణీ సంస్థలను కూడా ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడానికి కుట్రలు పన్నుతున్నారు.

గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో రకరకాల పేర్లతో ప్రజలపై వేసిన రు.32,166 కోట్ల భారమే గాక.... కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చెప్పిందల్లా చేసిన వైసిపి సర్కారు వ్యవసాయపంప్ సెట్ లకు మీటర్లు బిగించింది.

"అదానీ-సెకి సోలార్ విద్యుత్ ఒప్పందం"పై వైసీపీ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తున్నదని ప్రతిపక్షంలో ఉండగా నేటి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. యూనిట్ విద్యుత్తు రు.1.99కే వస్తుంటే వైసీపీ ప్రభుత్వం రు.2.49 లకు ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. సెకి ఒప్పందంపై హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా దాఖలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ రంగానికి సంబంధించిన కొన్ని కీలక అంశాలపై ఇలాంటి వైఖరిని ప్రదర్శించిన తెలుగుదేశం తన కూటమితో అధికారానికి వస్తూనే విడుదల చేసిన ఏడు రకాల శ్వేత పత్రాలలో విద్యుత్ రంగం చాలా ముఖ్యమైనది. అందులో వైసిపి పాలనలో ప్రజలపై పడిన విద్యుత్ భారాలను వివరించారు.

కానీ, కేంద్ర ప్రభుత్వం విధించిన షరతుల గురించి ఒక్క ముక్క కూడా లేదు. విద్యుత్ రంగంలో గత ఐదేళ్ల కాలంలో రూ.32,166 కోట్ల భారం వేశారని మరో రూ.17,137 కోట్ల ట్రూ అప్, సర్దుబాటు చార్జీల భారం కూడా ఉందని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ సంస్థలు మొత్తంగా రూ.1.20 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వివరించారు. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం విద్యుత్ వినియోగదారులను ఆదుకునే చర్యలు తీసుకోలేదు. సరి కదా, గత సర్కారు బాటలోనే వేగవంతంగా భారాలు వేయడం గమనార్హం.

ఇంకా చెప్పాలంటే, కొన్ని అంశాల్లో అంతకంటే తీవ్రంగా వ్యవహరిస్తోంది. అది అధికారం చేపట్టాక రెండుసార్లు సర్దుబాటు చార్జీల భారం మోపింది. ఇది వినియోగదారులందరి పైన ఒకే రకమైన భారాలు మోపింది. అంటే నిరుపేదల నుండి శ్రీమంతుల వరకు ఒకే చార్జీ విధించింది. అంటే సామాన్యులకు, పేదలకు నడ్డి విరిచింది. ఈ రెండు విడతలు కలిపి ప్రజలపై రూ.15,485 కోట్ల భారం వేశారు.

ప్రతి యూనిట్కు నెలకు రూ.1.46 నుండి రూ.1.65 అదనంగా చెల్లించవలసి వస్తోంది. అంటే నెలకు 30 యూనిట్లు, అంతకన్నా

తక్కువ వాడే గృహ వినియోగదారునికి సాధారణ చార్జీ యూనిట్‌కు రూ. 1.90 కాగా అన్ని విడతల సర్దుబాటు చార్జీలు కలిపి రూ. 2.75 వరకు అదనంగా చెల్లిస్తున్నారు. ఇలా అన్ని ప్రజాస్వామ్య సూత్రాలకు తిలోదకాలు ఇస్తూ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాల్సిన విద్యుత్ నియంత్రణ మండలిని పాలకులు డమ్మీగా మార్చారు.

మోదీ ప్రభుత్వం తన సహజ మిత్రుడైన అదాని గ్రూపు సంస్థల నుండి విద్యుత్తును కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను పత్తిడి తేవడమే కాక, ఆయా ప్రభుత్వాలకు నేరుగా అతని సంస్థ భారీగా ముడుపులు చెల్లించిందని వార్తలు వచ్చాయి. అందులో భాగంగా అదానీ గ్రూపు సౌరవిద్యుత్తును కొనుగోలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు మొత్తంగా రూ. 2,029 కోట్లు ముడుపులు చెల్లిస్తే అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దలకే రూ. 1,750 కోట్లు ముట్టాయని చెప్పారన్నది ప్రధాన అభియోగంగా అమెరికా కోర్టులో కేసు నమోదు కావడం పెను సంచలనం కలిగించింది. అదాని ఒప్పందం చేసుకున్నది రాష్ట్ర ప్రభుత్వాలతోనే గనుక మాకేం సంబంధం లేదంటూ ప్రధానమంత్రి బుకాయిస్తున్నా, అదాని ఒప్పందం చేసుకున్నది సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని **సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి)తో** గనుక కేంద్రమే ఇందుకు సూత్రధారి అన్నది ముమ్మాటికి నిజం. అందుకు అదానిని కాపాడడానికి ప్రధానమంత్రి తన శైలిలో ప్రయత్నాలు చేస్తున్న మాట కూడా వినపడుతున్నది.

ఇదే అదనుగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 'మేము కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెకి తో ఒప్పందం చేసుకున్నాం తప్ప అదానితో కాదు' అంటున్నా, రాష్ట్ర ప్రభుత్వ రంగంలోని మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు చేసుకున్న ఒప్పందంలో విద్యుత్ సరఫరా అదానీ గ్రీన్ నుండి జరుగుతుందని, దానికి కమిషన్‌గా సెకికి యూనిట్‌కు 7 పైసలు చొప్పున చెల్లిస్తామని సంతకాలు చేశారు. కాబట్టి, ఒప్పందం దానితో కాదంటూ వైసీపీ చేస్తున్న వాదన కూడా బుకాయింపే. ఇదే గాక, అనేక పోర్టులు, సహజ సంపద అదానికి గత ప్రభుత్వం కట్టబెట్టడం తెలిసిందే. ఇంత జరుగుతున్నా అప్పటి ప్రతిపక్షంలో ఉన్న నాయకులు నేటి కూటమి ప్రభుత్వ పెద్దలు ఏ మాత్రం నోరు విప్పకపోవడం విడ్డూరమే కాదు సరి కదా, సంస్కరణలకు ఆద్యుడైన చంద్రబాబు నాయుడు పాలనలో మరింత వేగవంతం అవుతాయి. మరింత భారాలు పెరుగుతాయి తప్ప ప్రజలకు ఏమాత్రం మేలు జరిగే అవకాశం లేదు.

ఇప్పుడు ఈ సోలార్ విద్యుత్ ఒప్పందంలో యూనిట్‌కు అదనంగా రూ. 1.70 చెల్లిస్తే 25 ఏళ్ల పాటు రాష్ట్ర ప్రజలు లక్ష కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇది మోయలేని భారమే. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు కూడా అదాని కంపెనీవే. ఇప్పటికే ఉన్న మీటర్లు కచ్చితంగా పనిచేస్తున్నా కూడా మీటర్ మార్చాల్సిందే. దాని విలువను ఏడు నుండి తొమ్మిది ఏళ్లలో నెలనెలా వినియోగదారులే చెల్లించాలి. ఇది వినియోగదారులపై బలవంతంగా వేస్తున్న అదనపు భారం.

అంతేకాదు, మరీ దుర్మార్గమైన విషయం ఏమంటే, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి డిస్కమ్ ల ద్వారా వినియోగించే పునరుత్పాదక ఇంధన విద్యుత్ అంటే సౌర మరియు పవన విద్యుత్తు తప్పనిసరిగా 20 శాతం వినియోగించాలనేది కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతు. అలా అయితే జెన్‌కోల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న విద్యుత్తు వృధా అవుతుంది లేదా తగ్గించుకోవాలి. దీనివల్ల ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడతాయి. ప్రైవేటు విద్యుత్ ను తప్పనిసరిగా ఎక్కువ రేటు అయినా సరే కొనాలి. ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తక్కువ రేటుకు ఉత్పత్తి చేస్తున్నా మూసివేయాలి. సెకి పై అమెరికా కోర్టులో కేసు నమోదైన వెంటనే కెన్యా, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకున్నాయి. శ్రీలంక ప్రభుత్వము అదానితో చేసిన ఒప్పందాలను పక్కన పెట్టింది. కానీ, మన రాష్ట్ర ప్రభుత్వము అదాని గ్రూపుతో చేసుకున్న విద్యుత్తు, పోర్టులు, డేటా సెంటర్ తదితర ఒప్పందాలన్నింటినీ కనీసం సమీక్షించేందుకు కూడా వెనకాడుతుంది.

అలాగే విద్యుత్ వినియోగదారులకు యూనిట్‌కు 6 పైసలుగా ఉన్న విద్యుత్ సుంకాన్ని అప్పటి వైసీపీ ప్రభుత్వము ఒక రూపాయికి పెంచింది. దానిపై కోర్టు స్టే మంజూరు చేయడంతో ఇప్పటి కూటమి ప్రభుత్వము దాన్ని చట్టబద్ధం చేసింది. భారాలు మోపడంలో వైసీపీకి ఏ మాత్రం తీసిపోకుండా కూటమి ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నది. విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెర వేసే "టైం ఆఫ్ డే టారీఫ్" విధానాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తప్పనిసరిగా విద్యుత్ వినియోగించాల్సిన సమయాల్లో చార్జీల మోత మోగిస్తారు. అంటే డిమాండ్ ను బట్టి ఛార్జీలు విధించే ఈ విధానంను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి కూడా అనుమతించడం దారుణం. వినియోగదారులు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించారో తెలుసుకోవాలంటే స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు తప్పనిసరి కానున్నాయి. ఈ కాంట్రాక్ట్ కూడా అదానీ కంపెనీ నే దక్కించుకున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 59,21,344 మీటర్లను బిగించనున్నది. అసలు ఆదానీ స్మార్ట్ మీటర్ల కోసమే "టైం ఆఫ్" విధానాన్ని అమలు చేస్తున్నారని విద్యుత్ నిపుణులు పేర్కొంటున్న విషయము ముమ్మాటికి నిజం.

మొత్తానికి అధికారం చేపట్టిన ఈ తొమ్మిది మాసాల్లో రూ. 15,450 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలపై విధించింది. ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం తేడా లేకపోగా, "టైం ఆఫ్ డే" లాంటి కొత్త వడ్డనలతో మరిన్ని భారాలు పెంచుతున్నారు. సంస్కరణల పేరుతో ప్రజలకు షాకులివ్వబోతున్నారు. అందుకే ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని, సెకి ఒప్పందం రద్దు చేయాలని, టైం ఆఫ్ డే విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించ డానికి సన్నద్ధమవుతున్నారు.




వ్యోమనౌక మొరాయించడంతో గత తొమ్మిది నెలలుగా అంతరిక్షం లోనే బంది అయిపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు మార్చి 18న భూమిపై సురక్షితంగా కాలు మోపడంతో అంతటా ఆనందోత్సాహాలు వెల్లువిరిసాయి.

అంతరిక్షంలోకి సామాన్యులను తీసుకువెళ్ళడానికి నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ ఒకటి తయారు చేసింది. దీని కోసం బోయింగ్ CST-100 స్టార్ లైనర్ అంతరిక్ష నౌకను అభివృద్ధి చేసారు. ఈ బోయింగ్ స్టార్ లైనర్ పరీక్షల నిమిత్తం సునీతా విలియమ్స్ బుచ్ విల్మోర్‌లను ఎంపిక చేసారు. వారిద్దరూ స్టార్ లైనర్‌ను పరీక్షించి 8 రోజులలో భూమికి తిరిగి రావలసి ఉంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)తో స్టార్ లైనర్ విజయవంతంగా అనుసంధాన మైనప్పటికీ అనంతరకాలంలో దాని థ్రస్టర్లు పనిచేయకపోవడంతో బాటు ప్రొపల్షన్ సిస్టమ్‌లో హీలియం లీకేజి కావడంతో టెక్నికల్ సమస్యలు తలెత్తాయి.

అదీగాక భూమికి 409 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎసఎస్) నుంచి తిరిగి భూమికి చేరుకోవడం చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఏ మాత్రం తేడా వచ్చినా నలుగురు వ్యోమగాముల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. అప్పటికే సాంకేతిక లోపాలతో స్పేస్ షటిల్ పేలిపోయిన సందర్భంలో కల్పనాచావ్లాతో బాటు ఇతర వ్యోమగాములు దుర్మరణం చెందిన ఉదంతం ఉండడంతో నాసా వారిని సురక్షితంగా భూమిపైకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ప్రవేట్ కంపెనీ అయిన స్పేస్ ఎక్స్‌తో కలిసి క్రూ-9 డ్రాగన్ అనే స్పేస్ షటిల్‌ను ప్రయోగించింది.

క్రూ డ్రాగన్‌లో వెళ్ళిన ఇద్దరు వ్యోమగాములు నిక్‌హేగ్, గోర్బునోవ్ అంతరిక్ష కేంద్రంలో ఉన్న సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లను భూమిపైకి తీసుకువచ్చేందుకు ప్రక్రియ ప్రారంభించారు. భారత కాలమానం ప్రకారం మార్చి 18 ఉదయం 8:15 గంటలకు క్రూ డ్రాగన్ భూ దిశగా తిరుగు ప్రయాణం మొదలు పెట్టింది. భూ వాతావరణంలోకి ప్రవేశించే సమయంలో క్యూ డ్రాగన్ 28,800 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. దీనివల్ల కలిగిన రాపిడి కారణంగా వ్యోమనౌక చుట్టూ 1600 డిగ్రీల వేడి ఉత్పన్నమైంది. దీంతో వ్యోమనౌకతో కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగి కొంతసేపు ఉత్కంఠ ఏర్పడింది. అయితే డ్రాగన్ క్యాప్సూల్‌లో నాసా ఫినోలిక్-ఇంప్రెగ్నేటెడ్ కార్బన్ అబ్లేటర్ (పికా) అనే హీట్ రెసిస్టెంట్ పదార్థాన్ని వాడింది. వ్యోమనౌక చుట్టూ ఉన్న ఈ ఉష్ణ కవచం 1600 డిగ్రీల వేడిని తట్టుకుని నిలబడింది.

సముద్ర జలాలకు 18 వేల అడుగుల ఎత్తులో ఉండగా.. వ్యోమ నౌకలోని రెండు డ్రోగ్ పారాచూట్లు విచ్చుకున్నాయి. ఆ సమయంలో వ్యోమనౌక గంటకు 560 కి.మీ. వేగంతో ప్రయాణిస్తోంది. డ్రోగ్‌చూట్లు సమర్ధంగా పనిచేయడంతో క్రమంగా దాని వేగం తగ్గిపోయింది. ఈ వేగం గంటకు 190 కి.మీ.కి చేరుకోగానే సాగర జలాల నుంచి 6,500 మీటర్ల ఎత్తులో రెండు ప్రధాన పారాచూట్లు విచ్చుకున్నాయి. డ్రోగ్‌చూట్లు, పారాచూట్లు క్రూ డ్రాగన్ వేగాన్ని సమర్ధంగా తగ్గించి గంటకు 25 కి.మీ. వేగానికి తీసుకురావడంతో ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో క్రూ నెమ్మదిగా దిగింది. సహాయక సిబ్బంది వెంటనే వారిని సురక్షితంగా తీసుకొచ్చారు. క్యూ డ్రాగన్ నుండి బయటకు వస్తూ సునీతా విలియమ్స్ చిరునవ్వుతో అభివాదం చేయడంతో నాసా స్పేస్ ఎక్స్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.

సునీత అమెరికాలోని ఒహియో రాష్ట్రంలో 1965 సెప్టెంబర్ 19న జన్మించింది. తండ్రి దీపక్ పాండ్యా భారతదేశం గుజరాత్ రాష్ట్రానికి చెందినవారు కాగా, తల్లి బోనీ జలోకర్ స్లోవేకియా దేశస్తురాలు. వీరికి ఉన్న ముగ్గురు సంతానంలో సునీత చివరిది. ఆమె అమెరికాలోని నావల్ అకాడెమీలో ఫిజిక్స్ డిగ్రీ, ఫ్లోరిడా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసింది.

తండ్రి సూచనతో నౌకాదళంలో బేసిక్ డ్రైవింగ్ ఆఫీసర్‌గా చేరింది. నేవల్ ఏవియేటర్‌గా హెలికాప్టర్ కంబాట్ సపోర్ట్ స్క్వాడ్రన్3 నేతృత్వంలో యుద్ధ విమానాలు నడపడంలో శిక్షణ తీసుకుంది. 30 సంవత్సరాల వృత్తిలో వివిధ ఎయిర్ క్రాఫ్ట్ లపై 2770 విమాన (ఫ్లైట్ అవర్స్) గంటల అనుభవం గడించింది..

1998లో నాసా ఆమెను వ్యోమగామిగా ఎంపిక చేసింది. అనంతరం అంతరిక్ష యానంలో శిక్షణనిచ్చింది. కల్పన చావ్లా తరువాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ మూలలున్న రెండవ మహిళగా సునీతా విలియమ్స్ గుర్తింపు పొందింది. 2006, 2012లలో రెండుసార్లు అంతరిక్షానికి వెళ్ళివచ్చిన సునీతా మూడవ సారి వెళ్ళిన సందర్భంలో అనుకోని ప్రమాదం ఏర్పడింది.

అంతరిక్ష పర్యటన అంత సులభం కాదు. ఇందులో ఎన్నో సవాళ్లు ఉంటాయి. మనిషి బలహీనపడుతున్నా సడలని ఆత్మవిశ్వాసం సునీత సొంతం. భూమి ఉపరితలం నుండి 420 కి.మీ (261మైళ్ళు ) దూరం ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి గంటకు 70 వేల కిలోమీటర్ల వేగం తో ప్రయాణించే వ్యోమనౌక నుండి దిగి ఐఎస్ఎస్ పరిశోధనల కోసం అలుపెరకుండా, నిబ్బరం కోల్పోకుండా పుడమిపైకి తన సందేశాలను పంపిస్తూ ఇది తమ సంతోష స్థావరం అంటూ పలకడానికి, గుండెదిగువ బాధను దిగమింగుకుని గత తొమ్మిది నెలల కాలం నుండి ఆనందాన్ని మాత్రమే పుడమిపైకి వెన్నెలల పంచిన సునీతా విలియమ్స్. వ్యక్తిత్వ వికాసం మనందరికీ ఆదర్శప్రాయం.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id
ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయునికి భార్య చనిపోయారు. ఒక కుమారుడు మాత్రమే ఉన్నారు. ఆయనకు చైల్డ్‌కేర్ లీవు వర్తిస్తుందా?

– **వైకుంఠ రావు,** తిరుపతి

**జవాబు** : ఆయన పునర్వివాహం చేసుకోకుండా ఉన్నట్లయితే కుమారుని వయస్సు 18 సం॥ల వరకు శిశుసంరక్షణ సెలవు వాడుకోవచ్చు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు వేసవి సెలవుల ముందు 4 రోజులు కమ్యూటెడ్ సెలవు పెట్టియున్నారు. వేసవి సెలవుల మధ్యలో విధులలో చేరే అవకాశం ఉందా?

– **గంగధార్,** కర్నూలు

**జవాబు** : సెలవుల మధ్యలో విధులలో చేరే అవకాశం లేదు. జిఓ ఎంఎస్ నం.177 ఆర్థిక; తేదీ.19.06.1969 ప్రకారం కమ్యూటెడ్ సెలవు అనంతరం వేసవి సెలవుల ప్రారంభ తేదీ నుండి విధులలో చేరడానికి వీలుగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమర్పిస్తే వేసవి సెలవులను సఫిక్స్ చేసుకోవచ్చు. సెలవుల మధ్యలో లేదా సెలవుల అనంతరం విధులలో చేరడానికి వీలుగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమర్పిస్తే సెలవులు మొత్తం ఉద్యోగి సెలవు పెట్టినట్లు గానే పరిగణించబడుతుంది.

**ప్రశ్న** : సర్వీస్ వెరిఫికేషన్ ఉద్యోగుల సేవా పుస్తకంలో ఏప్రిల్ మాసంలో వేయాలని కొందరు, ఎప్పుడైనా పర్వాలేదని కొందరు అంటున్నారు. ఏది వాస్తవం? ఎప్పుడు నమోదు చేయాలి.

– **మణికంఠ,** నంద్యాల

**జవాబు** : సర్వీస్ వెరిఫికేషన్ ఏప్రిల్ మాసంలోనే తప్పనిసరిగా నమోదు చేయాలి. ఆంధ్రప్రదేశ్ ఫండమెంటల్ రూల్స్ మరియు సబ్సిడరీ రూల్స్‌నందలి అనగ్జర్–II, పార్ట్–III నం. 8388/515/ఎఫ్ఆర్–II/2011–1, తేదీ.20.01.2012 నందు The service books and rolls in each office should be taken up for verification in APRIL of every year అని పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కోడ్ వాల్యూం–1 నందలి ఆర్టికల్ 325 ప్రకారం మే నెల జీతాల బిల్లులు వేసే సందర్భంలో డిడిఓలు సర్టిఫికెట్ జతపరచవలసి ఉంటుంది.

**ప్రశ్న** : నా ఏపిజిఎల్ఐ చివరి ప్రీమియం తేదీ ముగిసినా ఇంకా నాలుగు నెలలు ప్రీమియం అదనంగా మిన హాయింపు జరిగింది. అదనంగా చెల్లించిన ప్రీమియం తిరిగి వస్తుందా?

– **రమణయ్య,** చిత్తూరు

**జవాబు** : చివరి ప్రీమియం తేదీ మీ బాండ్‌పై ఉంటుంది. సదరు విషయాన్ని మీ డిడిఓకి తెలియజేసి మినహాయింపు ఆపమని కోరాలి. ఇప్పటికైనా విషయాన్ని డిడిఓ దృష్టికి తీసుకు వెళ్ళండి. రికవరీ నిలుపుదల చేస్తారు. ఏపిజిఎల్ఐ ముగింపు దరఖాస్తును పంపుకుంటే అదనంగా చెల్లించిన మొత్తం కూడా మీ చివరి చెల్లింపుతోబాటు చెల్లిస్తారు.

**ప్రశ్న** : నేను 1998లో ఎస్‌జిటిగా జాయిన్ అయ్యాను. మొత్తం 150 రోజులు జీతనష్టపు సెలవు పెట్టాను. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటే పూర్తి పెన్షన్ వస్తుందా? జీత నష్టపు సెలవును ఏ విధంగా లెక్కిస్తారు.

– **శ్రీరామచంద్రమూర్తి,** మొగల్తూరు

**జవాబు** : వ్యక్తిగత కారణముల వలన పెట్టిన జీత నష్టపు సెలవు అయితే 36 నెలల వరకు, వైద్య కారణములచే పెట్టినచో మొత్తం సెలవును సర్వీస్‌కు లెక్కిస్తారు. మీకు పూర్తి పెన్షన్ అంటే ప్రస్తుతము తీసుకుంటున్న మూల వేతనంలో సగం రావాలంటే వెయిటేజీతో కలిపి 33 సం॥ల సర్వీస్ పూర్తి కావాలి. ఇంకా మీకు ఎంత సర్వీసు మిగిలి ఉందో చెప్పలేదు కాబట్టి పెన్షన్ గురించి చెప్పలేము.

**ప్రశ్న** : నేను ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా పనిచేయుచున్నాను. నాకు అర్హతలు లేనందువలన 24 సం॥ల స్కేలు ఇవ్వలేదు. నాకు 30 సం॥ల సర్వీస్ నిండిన తర్వాత 30 సం॥ల ఇంక్రిమెంట్ ఇస్తారా? – **కావ్య,** బాపట్ల

**జవాబు** : జిఓ ఎంఎస్ నం.1; తేదీ.17.01.2022నందు employee, on completion of 30 years of service in a particular post, may be granted one increment in the SPP Scale IIA/ SAPP Scale IIA, as the case may be, which shall be called the Special Promotion Post Scale II -B/ Special Adhoc Promotion Post Scale II-B అని పేర్కొన్నారు. దీని ప్రకారం 30 సం॥ల ఇంక్రిమెంట్ అంటే 24 సం॥ల స్కేలులోనే ఒక ఇంక్రిమెంట్ అంటే 24 సం॥ల స్కేలులోనే ఒక ఇంక్రిమెంట్ ఇవ్వబడుతుంది. మీకు 24 సం॥ల స్కేలుకే అర్హత లేనందున 30 సం॥ల ఇంక్రిమెంట్ ఇవ్వరు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు సస్పెండ్ అయి 8 నెలలు దాటింది. అతనికి అర్థజీతపు సెలవు వేతనంతో సమానంగా సబ్సిస్టెన్స్ అలవెన్స్ చెల్లిస్తున్నాము. వారికి హెచ్ఆర్ఏ చెల్లించవచ్చా? నిలిపివేయాలా? – **దుర్గారావు,** ప॥గో॥

**జవాబు** : చెల్లించవచ్చు. ఆర్థిక శాఖ మెమో నం.47710బిఏ / 245/ఏ2/అడ్మిన్.II/98; తేదీ.04.01.1999 ప్రకారం సస్పెన్షన్‌లో ఉన్నవారికి కాల పరిధితో సంబంధం లేకుండా హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు చెల్లించవచ్చు.

# ఏపిఎస్ వర్ధంతి కార్యక్రమాలు


కడప



నెల్లూరు


తిరుపతి


ఏలూరు



అనకాపల్లి



శ్రీకాకుళం


డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ


చిత్తూరు


కాకినాడ


పశ్చిమగోదావరి - తాడేపల్లి



గుంటూరు


పల్నాడు



నంద్యాల



అనంతపురం


విజయనగరం

# ఉద్యమ వార్తలు

## శ్రీకాకుళం

మార్చి 8 శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం శ్రీకాకుళంలోని యుటిఎఫ్ భవన్‌లో యుటిఎఫ్ సిఐటియు ఐద్వా ఎస్ఎఫ్ఐ జెవివిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి పిలుపుమేరకు మహిళల సమానత్వం సాధికారత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యఅతిథి పూర్వ పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్. శర్మ మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరుగుతున్న పీడనకు వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారా సమానత్వం సాధికారత సాధించుకో గలరని అందుకోసం మహిళలంతా ఉద్యమించాలని అందుకు పురుషులంతా సహకరించాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు ఏ మహాలక్ష్మి, అంగన్వాడి ఉద్యోగ సంఘం జిల్లా నాయకురాలు కళ్యాణి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ దమయంతి, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ కోరాడ శాంతి ప్రియ, జిల్లా కార్యదర్శి జి శారద, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవిత్ర, జన విజ్ఞాన వేదిక మహిళా విభాగం సమత కన్వీనర్ పేడాడ వేదవతి జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు తంగి ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శులు హనుమంతు అన్నాజీ రావు, గొంటి సురేష్ కుమార్, టివి టి భాస్కర్, గురుగుబెల్లి శ్రీరామచంద్రమూర్తి, యుటిఎఫ్ నాయకులు పి రమణకుమారి, పుణ్యవతి మాలతి, ఉషా రాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చందు, నాయకులు రాజు విద్యార్థులు, శ్రామిక మహిళలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంలో 10 సం॥లుగా సేవలందిస్తున్న వాచ్‌ఉమెన్ రాజులమ్మను ఘనంగా సత్కరించారు.

## కృష్ణా

యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ నిర్వహించినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8 యుటిఎఫ్ ఆఫీస్, మచిలీపట్నం నందు శ్రీమతి జె ఝాన్సీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి.

ముఖ్య అతిథులుగా గౌరవ కలెక్టర్ గారి సతీమణి శ్రీమతి పృథ్వీ కళ్యాణి మరియు డా. డి.ఆశాలత, ప్రొఫెసర్ హెచ్ ఓ డి, ఎనాటమి వైస్ ప్రిన్సిపాల్ (గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ మచిలీపట్నం) హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కే ఏ ఉమామహేశ్వర రావు గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి కనకారావు గారు, అధ్యక్షులు మహమ్మద్ షౌకత్ హుస్సేన్ గారు, గౌరవ అధ్యక్షులు లెనిన్ గారు మరియు సిఐటియు, ఐద్వా, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, మచిలీపట్నం ప్రాంతీయ శాఖల బాధ్యులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళా టీచర్లు పాల్గొన్నారు.

## నెల్లూరు

మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యుటియఫ్ జిల్లా ఆఫీస్ నెల్లూరు యందు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన మహిళా సదస్సుకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు పి. సుభాషిణి అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.ఎస్.నాగమణి, యుటియఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇంటికి వెలుగు ఇల్లాలు అన్నట్లుగా ఒక స్త్రీ విద్యావంతురాలయితే కుటుంబం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. ఎంతోమంది మహిళలు సమాజభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేశారని, మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే లింగ వివక్షత ఉండదని తెలిపారు. కుటుంబ పోషణతోపాటు సామాజిక స్పృహను కూడా కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అల్లరి మూకల అఘాయిత్యాలకు బలికాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా జీవితానికి లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని, ఆర్థిక స్వావలంబన సాధించుకోవడానికి అనునిత్యం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను అందిపుచ్చుకొని బాధ్యతాయుతంగా జీవించాలని కోరారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి. శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రమాదేవి, ఐదువ జిల్లా కార్యదర్శి ఎస్.కె. మస్తాన్ బి, జగదీశ్వరి, ఎల్.ఐ.సి. నాయకులు, అంగనవాడి జిల్లా అధ్యక్షులు సుజాతమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు విజయలక్ష్మి,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి. శేషులు, జి.వి. చలపతి శర్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ . నెల్లూరు ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీకాళహస్తి మరియు సూళ్లూరుపేటలలో జరిగాయి. సూళ్లూరు పేటలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈఎస్ఐ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ గారు మాట్లాడుతూ "మహిళాభ్యుదయమే సమాజ పురోగతికి మూలం" అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వై. విజయశ్రీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మహిళలు తమ తమ రంగాల్లో ఆశించిన పురోభివృద్ధి సాధించలేకపోతున్నారని, ఇందుకు కారణం వారికి స్థిరమైన లక్ష్యం లేకపోవడమేనని తెలిపారు. సామాజిక నేపథ్యంలో మహిళల పాత్ర పరిమితమైనప్పటికీ ఆధునిక సమాజానికి తగ్గట్లుగా అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ముందడుగు వేయాలని కోరారు.

అనంతరం శ్రీకాళహస్తిలో జరిగిన మహిళా సదస్సులో యుటిఎఫ్ 40మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి మెమెంటోలను, సర్టిఫికెట్లను అందించారు.

ఈ కార్యక్రమాలలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జిల్లా అధ్యక్షులు జి జె రాజశేఖర్, సహాధ్యక్షులు ఎం.జయంతి, జిల్లా కోశాధికారి కె.మోహన్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ సునీల, పూర్వ జిల్లా సహాధ్యక్షుడు సూర్యప్రకాష్, పూర్వ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు సి వెంకటకృష్ణ, కే ప్రభాకర్, ఓ విజయ కుమార్, ఏ హేమాంబరధర రావు, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ మునెయ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ కె. భక్తవత్సలం, జన విజ్ఞాన వేదిక నాయకులు శామ్యూల్ గారు, సి ఐ టి యూ నాయకులు సాంబశివయ్య, 11 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అధిక సంఖ్యలో మహిళా మరియు పురుష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చిత్తూరు

2025 మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చిత్తూరు యు టి ఎఫ్ కార్యాలయంలో మహిళా సదస్సు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీమతి కె. దీనావతి అధ్యక్షతన జరిగినది.

ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ మాటల్లో కాదు ఆచరణలో సమానత్వాన్ని చూపడానికి అన్ని రంగాల శక్తులు కృషి చేయాలని, మహిళా చైతన్యం పెరిగినప్పుడే సమసమాజ స్థాపనకు సాధ్యపడుతుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన మహిళా ఉపాధ్యాయినీలను యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన చిరు సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. మణిగండన్, జిల్లా సహాధ్యక్షులు రెహానా బేగం, కె రెడ్డప్ప నాయుడు, నాయకులు డి. ఏకాంబరం, కె.సరిత,ఎం.పార్థసారథి, కె.గణేష్ కుమార్, ఎంసీ నిర్మల, తుంబూరు బాలాజీ, పద్మావతి, రేవతి, రాజేష్ కుమార్, చిరంజీవి, లీలావతి, రమాదేవి, ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి షకీలా బేగం, చిట్టెమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు, వివిధ మండలాల నుండి 70 మంది మహిళలు హాజరు కావడం జరిగింది.

### కడప

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల యందు యుటియఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మహిళా సదస్సుకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి అధ్యక్షత వహించారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అపర్ణ మరియు ప్రముఖ న్యాయవాది జయశ్రీ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. “ఇంటికి వెలుగు ఇల్లాలు” అన్నట్లుగా ఒక స్త్రీ విద్యావంతురాలయితే కుటుంబం మొత్తం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు. ఎంతోమంది మహిళలు సమాజభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేశారని, మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే లింగ వివక్షత ఉండదని తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రూతు ఆరోగ్య మేరీ, కృష్ణారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, శివశంకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాగ్యవతి,వీణా పల్లవి, మేరీ ప్రసన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు

**ఎమ్మిగనూరు :** సమానత్వంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని యూటిఎఫ్ పూర్వరాష్ట్ర కార్యదర్శి యస్. నాగమణి, అడ్వకేట్ విమల, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, అంగన్వాడి జిల్లా కార్యదర్శి నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక వీవర్స్ కాలనీ ఉన్నత పాఠశాలలో మహిళా చైతన్య సదస్సు జరిగింది.

సమానత్వ పురోగతి చర్యలను వేగవంతం చేయడం కర్తవ్యంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు కోసం, సమాన పనికి సమాన వేతనం కోసం, ఆస్తి హక్కు కోసం, పని గంటలు తగ్గింపు కోసం, పని ప్రదేశాలలో రక్షణకోసం ఎందరో మహిళా మణులు. చేసిన త్యాగాలు బలిదానాల ఫలితంగా ఈరోజు మహిళలకు హక్కులు సాధింపబడిన రోజు స్ఫూర్తిదాయకమైన రోజు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మహిళానాయకులు బి. ఉమ, యం. కె. విజయలక్ష్మి, సుశీలమ్మ, నాగస్వర్ణలత, అరవిందమ్మ, కళావతి, డి.జయమ్మ, కె. జయమ్మ, ఉమాదేవి, విక్టోరియ, భీమేశ్వరి, సువర్ణ, పద్మావతి, శివలక్ష్మి, శ్యామల అంగన్వాడీ, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సస్పెన్షన్లు ఎత్తివేయాలి




- డిఇఒను విధుల నుంచి తొలగించాలి
- ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ

ఎచ్చెర్ల మండలం కుప్పిలి మోడల్ స్కూల్‌లో పదో తరగతి పరీక్షల మాస్ కాపీయింగ్ పేరుతో 14 మంది ఉపాధ్యాయులపై విధించిన సస్పెన్షన్లను ఎత్తివేయాలని ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యాన నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ నుంచి జి.టి రోడ్డు మీదుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం వరకు మార్చి 25న నిరసన ప్రదర్శన చేపట్టారు.

ఉద్దేశ పూర్వకంగా ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలను అవలంభిస్తున్న డిఇఒ తిరుమల చైతన్యను వెంటనే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

పరీక్షా కేంద్రం వద్ద కాకుండా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉన్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులను పరీక్షలు రాయనీయకుండా గంట కాలం పాటు వృథా చేసినందుకు తనిఖీ బృందం సభ్యులు సమాధానం చెప్పాలని, ఉపాధ్యాయులపై పెట్టిన క్రిమినల్ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

డిఇఒ తిరుమల చైతన్య అక్రమాలపై శాఖా పరమైన విచారణ చేసి చర్యలు తీసుకోవా లన్నారు. అన్యాయంగా డిబార్ అయిన విద్యార్థులను బేషరతుగా పరీక్షలకు అను మతించాలన్నారు. డిఇఒను రిలీవ్ చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్.కిషోర్ కుమార్, గొంటి గిరిధర్, పొందూరు అప్పారావు, బమ్మిడి శ్రీరామ్మూర్తి, డిటిఎఫ్ నాయకులు పేడాడ కృష్ణారావు, ఎం.కృష్ణయ్య, ఎస్‌టియు నాయకులు జి.రమణ, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఊరు బడిని కాపాడండి



- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాల విజ్ఞప్తి
- డిఇఒ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

'మా ఊరు బడిని కాపాడండి' అంటూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు పార్వతీపురం డిఇఒ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు మార్చి 25న భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ప్రభుత్వ విద్యారంగంలో తీసుకొస్తున్న వినాశనకర విధానాలను విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు మాట్లాడుతూ ప్రతి పంచాయతీకి ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని, ప్రాథమిక పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను వేరు చేయొద్దని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీ మోహనరావు మాట్లాడుతూ యుపి పాఠశాలల ఎత్తివేత ఆలోచన విరమించుకోవాలని, విద్యార్థులను ప్రభుత్వ విద్యకు దూరం చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె. విజయ గౌరి మాట్లాడుతూ ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం విడనాడాలన్నారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రులను కూడగట్టి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

అనంతరం డిఆర్ ఒ కె. హేమలతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట రమేష్, కె. భాస్కరరావు, జిల్లా నాయకులు కె. జానకీరావు, జ్యోతి, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమ వార్తలు

### శ్రీకాకుళం

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి స్వామి గారు ఉపాధ్యాయులు సంక్షేమం కోసం 16 సంవత్సరాల తమ సర్వీసు ని విడిచిపెట్టి 1974 ఆగస్ట్ 10 వ తేదీ న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేడు రాష్ట్రంలో మొనగాడు సంఘంగా తీర్చిదిద్దే పద్ధతి అమోఘం. నేడు రాష్ట్రంలో లక్షకు పైబడి సభ్యులు కలిగి 50 సం॥ల స్వర్ణోత్సవాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని నూతన ఉత్తేజం పొందిన సంఘం యుటియఫ్ అని రాష్ట్ర కార్యదర్శి ఎస్. కిషోర్ కుమార్ కొనియాడారు.

జిల్లా సహాధ్యక్షురాలు బి.ధనలక్ష్మి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శ్రీరామమూర్తి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.హెచ్. రవీంద్ర జిల్లా కార్యదర్శిలు హెచ్. అన్నాజీ, పి.సూర్యప్రకాష్, జి.సురేష్, జెవివి రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్, రాష్ట్ర కౌన్సిలర్ పి. అప్పారావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి. బాబూరావు మండల శాఖ ప్రధాన కార్యదర్శిలు ఎల్. కోదండరామయ్యా, ఎల్. శ్రీను, పి.త్రినాథరావు, విశ్వనాధం, వసంతరావు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




### విజయనగరం

**బొబ్బిలి :** యుటియఫ్ బొబ్బిలి డివిజన్ ఆధ్వర్యంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సభ ను స్థానిక టిపి స్కూలు లో ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ వర్ధంతి సభ లో వక్తగా పాల్గొన్న కె.విజయగౌరి మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలు రథసారధిగా, ఉపాధ్యాయులు కు మెరుగైన వేతనాలు సాధనకు, విద్యారంగం ప్రభుత్వరంగంలో ఉండాలని తీవ్రమైన కృషి చేసారని, విద్యారంగానికి ఆయన చేసిన కృషి చాలా గొప్పదని అన్నారు. వెంకటస్వామి గారి చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేశవరావు,సత్యన్నారాయణ, వెంకటరావు, శ్రీనివాస్, రామకృష్ణ సుధాకర్, మహేష్, కృష్ణ దాసు, త్రినాధ్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ

యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సందర్భంగా యూటీఎఫ్ విశాఖ జిల్లా కార్యాలయంలో మార్చి 21న అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా అప్పారి వెంకటస్వామి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఆర్ అంబేద్కర్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ఎస్ నాగమణి, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి టి అప్పారావు, కోశాధికారి కె రాంబాబు, సీనియర్ నాయకులు గిరి గారు, పంకజం పాల్గొనడం జరిగింది.

### డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

అమరజీవి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సందర్భంగా మార్చి 21న అమలాపురం యుటియఫ్ హోంనందు ఏవిఎస్‌కు నివాళులు అర్పించడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు, జిల్లా గౌరవ అధ్యక్షులు పెంకి వెంకటేశ్వరరావులు పూలమాలవేసి నివాళు లర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం టివి సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు సురేంద్ర, జిల్లా కోశాధికారి సిహెచ్ కేశవరావు, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి బేతినిడి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు జీవి రమణ, పెన్నాడ శ్రీనివాసరావు, సమీప మండల బాధ్యులు పాల్గొని ఏవీఎస్ గారికి నివాళులు అర్పించినారు.

### పశ్చిమగోదావరి

ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య ప్రియ శిష్యులు, యూటీయఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి 24 వ వర్ధంతి సందర్భంగా మార్చి 21 స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో పి.డి.ఎఫ్. ఎం.ఎల్.సి. శ్రీ బి.గోపీమూర్తి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి గారి త్యాగాలను స్పూర్తిగా తీసుకుని ఆయన వదలి వెళ్ళిన ఉన్నత ఆశయాల సాధన కోసం పాటుపడదాం. ప్రభుత్వ విద్యారంగ వికాసానికి కృషి చేద్దాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయ రామరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు సి.హెచ్.పట్టాభిరామయ్య, జిల్లాకార్యదర్శులు సి.హెచ్.కుమారబాబ్జి, జి.రామకృష్ణం రాజు, కె.ఎస్.రామకృష్ణప్రసాద్, డి.ఏసుబాబు, మండల నాయకులు కె.త్రిమూర్తులు, పి.వి.రమణరాజు, బి.నాగబాబు, ఎం.శివరామ రాజు, పి.సీతారామరాజు, రాంభద్రరాజు, శ్రీరంగరాజు, పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### పల్నాడు

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన అప్పారి వెంకటస్వామి జీవితం నేటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు

అన్నారు. అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. మోహనరావు మాట్లాడుతూ యుటిఎఫ్ బలోపేతంలో వెంకటస్వామి కృషి మరువలేనిదన్నారు. తన 18 ఏళ్ల సర్వీసుని త్యాగం చేసి ఉపాధ్యాయ ఉద్యమాన్ని పటిష్టం చేశారని చెప్పారు. ఇతర నాయకులు మాట్లాడుతూ హెచ్ఎస్ఎ పెంపు, ఎఎఎస్ సాధించడం, అప్రెంటీస్ రద్దు, 2002 డిడీఎస్సీ అభ్యర్థులకు ఓపిఎస్ సాధించడంలో వెంకట స్వామి కృషి ఉందన్నారు. ముందుతరం నాయకుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని, సిపిఎస్ రద్దయ్యే వరకూ పోరాడదామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవధ్యక్షులు షేక్ ఖాసింపీరా, నాకకులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి, కె.తిరుపతిస్వామి, ఎ.శ్రీనివాసరావు, పి.సత్యానందరావు, డి.ఎన్.ఎస్ మూర్తి, వై.శ్రీనివాసరావు, ఎం.బ్రహ్మం, కె.రవి చంద్రశేఖర్, సాయి, గోవిందరాజులు నాయక్, అన్వర్ బాష, నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

### ప్రకాశం

ఉపాధ్యాయ ఉద్యమ నేత అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభను యుటియఫ్ జిల్లా కార్యాలయం,ఒంగోలు మరియు గిద్దలూరు ప్రాంతీయం, మార్కాపురం, కనిగిరి డివిజన్, ఎర్రగొండపాలెం, కంభం, దర్శి, పొదిలి ప్రాంతీయం, దోర్నాల నందు మార్చి 21వ తేదీన నిర్వహించిన అమరజీవి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సభలు ఘనంగా నిర్వహించారు.

ఒంగోలు జిల్లా కార్యాలయంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి యూటిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి 25 సంవత్సరాల పాటు పని చేశారన్నారు. ఉపాధ్యాయ లోకానికి విస్తృతమైన సేవలు అందించారని, యూటీఎఫ్ సంఘ బలోపేతానికి అవిరామ కృషి చేశారని, తన 14 సంవత్సరాల సర్వీస్ ను కూడా వదులుకొని సంఘానికి విస్తృతమైన సేవలు అందించిన గొప్ప ఉద్యమ నాయకుడని అన్నారు.

ఈ సందర్భంగా మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు డైరీలు, జీవోల ప్రచురణ పుస్తకాలు, 10వ తరగతి విద్యార్థులకు ముఖ్యమైన స్టడీ మెటీరియల్స్ తయారు చేయించే కార్యక్రమాలల్లో క్రియాశీలకంగా పాల్గొన్నరన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు, గౌరవాధ్యక్షులు ఎస్.రవి, సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, కోశాధికారి యన్.చిన్నస్వామి, జిల్లా కార్యదర్శులు, ప్రాంతీయ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

### నెల్లూరు

మార్చి 21వ తేదీన యుటియఫ్ నెల్లూరు జిల్లా కార్యాలయంలో యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతి సభ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి. అచ్చయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ సంఘం కోసం కుటుంబాన్ని, ఆరోగ్యాన్ని త్యాగం చేసిన మహనీయుడు వెంకట స్వామి అని,15 సంవత్సరాలు సర్వీస్ వదులు కొని సంఘం కోసం పని చేసిన గొప్ప ఆదర్శ నాయకుడు అని అన్నారు. ఆనాటి తరం నాయకుల త్యాగాలు గుర్తు చేసుకుని ఈనాటి ఉపాధ్యాయులు విద్యారంగ వికాసం కోసం,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ముందుకు రావాలని, అదే వెంకటస్వామికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి వి చలపతి శర్మ, జిల్లా కోశాధికారి ఎ.మురళీధర్ రావు, కార్యదర్శులు ఎన్. సురేంద్ర బాబు, కె.అనిల్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్.మధుసూదన్ రావు ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తిరుపతి

పుత్తూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు ప్రాంతీయ కేంద్రాలలో అమరజీవి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి సభలు జరిగాయి.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, జిల్లా అధ్యక్షులు జిజె రాజశేఖర్, సహాధ్యక్షులు ఎం కుమారస్వామి, గీతమ్మలు మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి గారి ఉద్యమ ఇప్పటివరకు దీర్ఘకాల త్యాగానికి సంఘ శ్రేయస్సు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తుది శ్వాస వరకు ప్రభుత్వ పాఠశాల పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే ఆలోచించి పని చేసినారని, వారి త్యాగం ముందు ప్రస్తుతం మన పోరాట పటిమలు చాలా చిన్నవని, భవిష్యత్తు పోరాటాలలో అపారి అప్పారి వెంకటస్వామి గారి ఆదర్శ భావాలను, ఉద్యమ భావాలను ప్రతి ఒక్క యూటీఎఫ్ సభ్యులు పునికిపుచ్చుకొని పాల్గొనాలని... ఆ విధంగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కావూరి ప్రభాకర్, ఎన్ శేఖర్, కే ఆదినారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ కేఎంఎస్ సునీల, పూర్వ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ పలువరు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**కడప**

యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, అపర చెన్నుపాటి అమరజీవి అప్పారి వెంకటస్వామి గారి 24వ వర్ధంతి సందర్భంగా కడప యుటిఎఫ్ భవన్‌నందు మార్చి 21న ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన త్యాగశీలి అప్పారి వెంకటస్వామి అని తెలిపారు.

చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలకు తూట్లు పొడిచి ఉద్యమాన్ని వేర్పాటు వాదులు పక్కకు లాగే సమయంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రోజు ఉపా ధ్యాయులు పొందుతున్న అనేక సదుపాయాలు అప్పారి వెంకటస్వామి లాంటి నాయకుల త్యాగ ఫలితాలని,వారి ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి సివి రమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్,శివ శంకర్, వీరనారాయణ, జమాల్ బాషా, సుబ్బారావు, రామకేశవ, ప్రకాష్ బాబు, విజయ్ కుమార్, శ్రీనివాసాచారి, బాబు తదితరులు పాల్గొన్నారు.

**నంద్యాల**

విద్యా రంగ వికాసం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అప్పారి వెంకట స్వామి తన జీవితాన్ని అంకితం చేశారు అని యూటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పీవీ ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం కోసం కుటుంబాన్ని, ఆరోగ్యాన్ని త్యాగం చేసిన మహనీయుడు వెంకట స్వామి అని, 15 సం॥లు సర్వీస్ వదులు కొని సంఘం కోసం పని చేసిన గొప్ప ఆదర్శ నాయకుడు వెంకట స్వామి అని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రాం మోహన్, అరవింద్, గోపాల్, రమణ, వెంకటేశ్వర్లు, శేఖర్, రాంనాయక్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నందికొట్కూరు :** విద్యా రంగ వికాసం కోసం,ఉ పాధ్యాయుల సంక్షేమం కోసం అప్పారి వెంకట స్వామి తన జీవితాన్ని అంకితం చేశారు అని యూటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సు ధాకర్ అన్నారు. స్థానిక సంతపేట పాఠశాలలో వెంకట స్వామి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడ మైనది. ఈ కార్యక్రమంలో వాసు, తిరు మలయ్య, జగదీష్, శ్రీను, తిక్క స్వామి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

కర్నూల్ జిల్లా యుటియఫ్ జిల్లా కార్యాలయంలో సంఘ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, ఉద్యమ నిర్మాత, ఏవిస్ 24వ వర్ధంతి ఘనంగా జరిపారు.

ఆ సందర్భంగా యుటియఫ్ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన అప్పారి వెంకటస్వామిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయనలాగా త్యాగం, క్రమశిక్షణ, కలిగి ఉండాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె. సురేష్ కుమార్ అన్నారు.

జిల్లా అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో సురేష్ కుమార్ మరియు జిల్లా కమిటీ, అప్పారి వెంకట స్వామి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ యుటిఎఫ్. సంఘ లక్ష్యాలకు అనుగుణంగా సంఘాన్ని తీర్చిదిద్దడం. 25 ఏళ్ల పాటు యూటీఎఫ్ కు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి ఏవీఎస్ నిజాయితీగా, క్రమశిక్షణను, ఆదర్శంగా తీసు కోవాలని తెలియజేశారు.

